# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 26 ఆగష్టు 2025


## ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం..

**కడప కార్పొరేషన్ ఆగస్టు 25 ప్రభాతవార్త:**

కడప నగరవాసుల నుంచి వచ్చే ప్రతి అర్జీని పరిష్కరిస్తామని కార్పొరేషన్ కమిషనర్ మనోజ్ రెడ్డి తెలిపారు. సోమవారం కడప నగరపాలక సంస్థలో నగర ప్రజల నుంచి విన్నతులను స్వీకరించారు. కార్యక్రమంలో సెక్రటరీ ఈ ఈ లు రామ్మోహన్ రెడ్డి, ధనలక్ష్మి, డి ఈ ఈ లు దిల్షాద్, కిరణ్, రెవెన్యూ ఆఫీసర్ కన్నయ్య, పి ఆర్ ఓ విజయ్ భాస్కర్ గౌడ్, కార్పొరేషన్ సిబ్బంది రాజు, శివకుమార్ తో పాటుగా టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, హెల్త్, ఇంజనీరింగ్, ప్లానింగ్ తదితర సెక్షన్ లలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## అల్లర్లకు పాల్పడితే కఠినచర్యలు

**కడప క్రైం ఆగస్టు 25, ప్రభాతవార్త :**



కడపలో ఈ నెల 27వ తేదీ జరుగబోవు వినాయకచవితి ఉత్సవాలను శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా ఘనంగా జరుపుకోవాలని డిఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు ఉత్సవ కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. పండుగను కులమతాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. వినాయకుడి మండపం దగ్గర అల్లర్లకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరూ, ప్రతిఒక్క కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని, అలాగే నిమజ్జనం సమయంలో ఆకతాయిలు అల్లర్లు చేస్తే వారిపై చట్టపరమైన కేసు నమోదు చేస్తామన్నారు. నిమజ్జన సమయంలో చిన్నపిల్లలు, ఈత రాని వారిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విగ్రహాల శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదన్నారు. పండుగ మొదలుకొని నిమజ్జనం పూర్తయ్యే వరకు కమిటీ వారిదే పూర్తి బాధ్యత అన్నారు. విగ్రహ ప్రతిష్ట సమయంలో గానీ, విగ్రహాన్ని ఊరేగింపు చేసే సమయంలో గానీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు చేసే నిమిత్తం అన్ని రకాలు అనుమతులు తీసుకోవాలని సూచించారు.

### తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన నాయకులకు మరియు కార్యకర్తలకు

# అధిష్టానం కచ్చితంగా న్యాయం చేస్తుంది





**రాయచోటి ఆగస్టు 24 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రం రాయచోటిలో జరిగిన రాజంపేట పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశంలో సోమవారం పట్టణంలోనే సుధా కళ్యాణమండపంలో జరిగిన రాజంపేట పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశం లో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మరియు రాష్ట్ర పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న మరియు పార్టీ కోసం కష్టపడిన నాయకులు కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అలాగే పదవులు కూడా పార్టీ కోసం పనిచేసిన వారికే దక్కుతాయని తెలిపారు.. అనంతరం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఆస్కాబ్ చైర్మన్ గన్ని రామాంజనేయులు కర్నూల్ డి సి ఎం ఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని ఎన్నికల సమయంలో ప్రజలకు ప్రతి హామీని సూపర్ సిక్స్ పథకాలు రూపంలో ప్రజలకు అందించిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదన్నారు గత వైసిపి ప్రభుత్వం లాగా తెలుగుదేశం పార్టీ స్కాముల పార్టీ కాదన్నారు ఈ కార్యక్రమంలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి ప్రసాద్ బాబు రాష్ట్ర పాలఏకిరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు రాజంపేట టిడిపి నియోజకవర్గపు ఇంచార్జ్ జగన్మోహన్ రాజు జిల్లా నుండి వచ్చిన టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## 28వ తేదీ నుంచి
# శ్రీ రంగనాథ స్వామి నూలు పూజ ఉత్సవాలు



శ్రీరంగ నాథ స్వామి దేవస్థానంలో మూల విరాట్

**పులివెందుల, ఆగస్ట్ 25, ప్రభాత వార్త:**

పులివెందుల పట్టణంలో వెలసిన పురాతన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఈనెల 28వ తేదీ నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు నూలు పూజ పవిత్రోత్సవాలు నిర్వహిస్తు న్నట్లు ఆలయ చైర్మన్ చింతకుంట సుధీ కర్ రెడ్డి, ఈవో కె.వి.రమణ తెలిపారు. ఈనెల 28 తేదీ నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు ఉదయం స్వామివారి మూలవిరాట్ కు ప్రత్యేక అభిషేకాలు ప్రతిరోజు నిర్వహిస్తారన్నారు. ప్రతిరోజు సాయంత్రం వేళ వివిధ వాహనాలపై స్వామివారి ఉత్సవమూర్తులను కొలువు తీర్చి వాహన సేవ పూజలు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 5వ తేదీన ఉదయం చల్లా వంశీయుల ఆధ్వర్యంలో శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవిల కల్యాణోత్సవం ఉంటుందన్నారు. అదే రోజు స్వామివారి కల్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. ఆగస్టు 28 తేదీన స్వామి వారికి హనుమద్ వాహన సేవ ఉంటుంది. 29వ తేదీన సింహ వాహన సేవ, 30వ తేదీన గరుడ వాహన సేవ, 31వ తేదీన ఆదిశేష వాహన సేవ, సెప్టెంబర్ ఒకటవ తేదీన చంద్రప్రభ వాహన సేవ, రెండవ తేదీన హనుమద్ వాహన సేవ, మూడో తేదీన అశ్వ వాహన సేవ, నాలుగో తేదీన హంస వాహన సేవ, ఐదవ తేదీన గజవాహన సేవ నిర్వహిస్తు న్నట్లు వారు వెల్లడించారు.

### రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షుని ఎన్నికపై
# నేతలతో అభిప్రాయ సేకరణ

**రాష్ట్ర మంత్రుల మంతనాలు... సీల్డ్ కవర్లో సీఎంకు త్రిసభ్య కమిటీ నివేదిక**



రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి స్వాగతం పలుకుతున్న జగన్మోహన్ రాజు

**రాజంపేట, ఆగస్టు25 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిఎంపికపై రాష్ట్ర మంత్రులు అభిప్రాయ సేకరణ చేపట్టారు. సోమవారం రాయచోటిలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. అధ్యక్ష పదవి కోసం పలువురు నేతలు పోటీపడ్డారు. తమకు అవకాశం కల్పించాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాయచోటి నేత సుగవాసి ప్రసాద్ బాబు దరఖాస్తు చేసుకున్నారు. అధ్యక్ష పదవిని ఆశిస్తున్న నేతలంతా త్రిసభ్య కమిటీకి దరఖాస్తులు అందజేశారు. సమావేశంలో త్రిసభ్య కమిటీకి నేతృత్వం వహించిన రాష్ట్ర సీనియర్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అభ్యర్థి ఎంపిక విషయంలో పార్టీ ఉద్దేశాన్ని స్పష్టంగా కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారు. పార్టీ అధికారంలో ఉండడంతో దీటైన నేతను ఎంపిక చేయాల్సి ఉంది. ముఖ్యంగా పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పార్టీ నాయకులను కలుపుకుపోవడం ద్వారా పార్టీ పటిష్టతకు పాటుపడే నేతను పార్టీ యోచిస్తోంది. నియోజకవర్గ నేతలను సమన్వయం పరచడం ఆషామాషీ కాదు. అందులోనూ అధికారంలో ఉన్న నేపథ్యంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అందుకు తగిన నేత ఎంపిక పైనే పార్టీ కసరత్తు చేస్తోంది. నిన్నటి వరకు పార్లమెంట్ నియోజక అవుతున్న జగన్మోహన్ రాజును రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జిగా ఎంపిక చేసిన నేపథ్యంలో కొత్త అధ్యక్షుని ఎన్నిక వ్యవహారం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎందుకంటే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అధికార పార్టీకి శాసనసభ్యులు లేరు. రాజంపేటలో మాత్రమే ఇంఛార్జిని ప్రకటించారు. పుంగనూరులో చల్లా బాబు ఎంపిక లాంచనమే. అయితే తంబళ్లపల్లెకు ఇంచార్జి ప్రకటించే విషయంలో పార్టీ తర్జనభర్జన పడుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా అధ్యక్ష పదవికి బీటైన అభ్యర్థిని ఎంపిక చేసే విషయంలో పార్టీ ప్రియా సిలక బాధ్యతలను సీనియర్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో పాటు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ,జనార్ధన్ రెడ్డి లకు అప్పగించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాంప్రసాద్ రెడ్డి , జనార్ధన్ రెడ్డి సుదీర్ఘంగా చర్చించారు. తాజాగా మంత్రి ఆనం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో వేర్వేరుగా మాట్లాడారు. వారి అభిప్రాయాలను విన్నారు. సామాజిక సమీకరణలు కూడా జిల్లా అధ్యక్షుని ఎంపికలో కీలకంగా కానుంది. రెండు నియోజకవర్గాలకు చెందిన నేతలు ఒక నేత పేరును సిఫార్సు చేసినట్లు సమాచారం. ఓ మంత్రి, మరొక నియోజకవర్గ నేత మైనార్టీ అధ్యక్షుని వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రులు, త్రిసభ్య కమిటీ ఎవరిని అధిష్టానానికి సిఫార్సు చేస్తుందో, అధిష్టానం వీరి సిఫార్సులు ఏ మేరకు పరిగణలోకి తీసుకుంటుందో త్వరలోనే తేలనుంది. ఇప్పటికే రాష్ట్ర యువ నేత, మంత్రి నారా లోకేష్ తో ఇద్దరు మంత్రులు జిల్లా అధ్యక్షుని ఎంపికపై చర్చించినట్లు సమాచారం.

## ఫిర్యాదులు పునరావృతం కాకుండా పరిష్కారం చూపాలి

**కడప క్రైం, ఆగస్టు 25, ప్రభాతవార్త :**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించే ఫిర్యాదులు పునరావృతం కాకుండా ఆయా పిర్యాదులపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం' నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలు మూలల నుండి వచ్చిన 120 మంది ఫిర్యాదుదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్‌స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఫిర్యాదులన్నింటిపై తీసుకున్న పరిష్కార చర్యలు, పూర్తి వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి అందజేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామిరెడ్డి, డి.టీ.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం, తదితరులు పాల్గొన్నారు.




ఫిర్యాదుదారుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్పి అశోక్‌కుమార్

## అధునాతన వసతులతో చెన్నంపల్లె ఎంపీపీ పాఠశాల పునర్నిర్మాణం

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



**కడప కలెక్టరేట్ ఆగస్టు 25 : ప్రభాతవార్త**

బద్వేలు మండలం చెన్నంపల్లె మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను అధునాతన వసతులతో పునర్నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బద్వేలు మండలం చెన్నంపల్లె ప్రాథమిక పాఠశాల పునర్నిర్మాణంపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బద్వేలు మండలం చెన్నంపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గదులను కోల్పోవడం జరిగిందని అందుకు సంబంధించి.. పరిహారంగా నేషనల్ హైవే వారు అందించిన మొత్తంతో పాటు... పాఠశాలకు సంబందించిన 50 ఎకరాల్లో తరగతి గదుల భవనంతో టాయిలెట్స్, అధుధునాతనంగా నిర్మించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల భవన నిర్మాణానికి అయ్యే ఖర్చు.. అంచనా ప్రతిపాదనలు తెలియజేయాలని సమగ్ర శిక్ష అధికారులను ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మోడల్ స్కూలుకు ఉండాల్సిన అన్ని నింబంధనలను తుచా తప్పక పాటిస్తూ అన్ని రకాల నాణ్యతా ప్రమాణాలతో పనులను వేగవంతం చేయాలన్నారు. మూడు నెలలో పాఠశాల భవన నిర్మాణాలు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ, ఎస్ఎస్ఏ ఎపిసి ఎ. నిత్యానందరాజులు, ఎస్ఎస్ఏ ఈఈ గురివిరెడ్డి, ఎంపిడివో మల్లీశ్వరి, సంబందిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మట్టి విగ్రహాలను వినియోగించి..
# పర్యావరణాన్ని పరిరక్షించండి..!!..

**కడప కలెక్టరేట్ ఆగస్టు 25 : ప్రభాతవార్త**



గణేష్ ఉత్సవాల్లో మట్టి వినాయక ప్రతిమలను వినియోగించి.. పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. గణేష్ ఉత్సవాల్లో పర్యావరణ సహిత మట్టి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంచేలా.. రాష్ట్ర పర్యావరణ నియంత్రణ మండలి వారు రూపొందించిన పోస్టర్ లను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు జిల్లా కలెక్టర్ కు మట్టి వినాయకుడి ప్రతిమను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మట్టివిగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన పెంచేలా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ (పిఓపి) విగ్రహాలను వాడడం వల్ల చెరువులు, నదులు, ఇతర జల వనరులు కాలుష్యం అవుతున్నాయన్నారు. తద్వారా ఎన్నో రకాల జీవరాశులకు ప్రాణ హాని కలుగుతోందన్నారు. ఈ విపత్తును నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహనతో గణేష్ ఉత్సవాల్లో మట్టి విగ్రహాలను వినియోగించాలన్నారు. మట్టి విగ్రహాలను వాడటం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు.. భవిష్య తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ ఇంజనీర్ సుధా కురుబ, జెడ్పి సీఈవో ఓబులమ్మ, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. శారద, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, తదితరుల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ముఠా కక్షలు మానీ ప్రశాంతంగా జీవించండి

**ముద్దనూరు.ఆగస్టు25. ప్రభాతవార్త:**



ముఠాకక్షలు మానీ ప్రతి ఒక్కరు ప్రశాంతంగా జీవించాలని సోమవారం నాడు కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామమైన చింతకుంట గ్రామంలో కడప పోలీస్ కళా జాగృతి బృందం మరియు, ఎస్సై మైనుద్దీన్ ఆధ్వర్యంలో మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు. ఫ్యాక్షన్ గొడవలలో కుటుంబాల చిన్నాభిన్నం అవుతాయని అవగాహన కల్పిస్తూ సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలపై కళా జాగృతి బృందం వారు నాటక రూపంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

# తొలగించిన పెన్షన్లను పునరుద్ధరించాలని ధర్నా



ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న వికలాంగ సంఘ నాయకులు , దివ్యాంగులు

**పులివెందుల , ఆగస్ట్ 25 , ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్లు తొలగించ్చినదుకు నిరసనగా వికలాంగుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పులివెందుల పట్టణం అంబకపల్లి రోడ్డు లోని మినీ సెక్రటేరియట్ నందు గల ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం దివ్యాంగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ తొలగించిన నిజమైన వికలాంగుల పెన్షన్లు అర్హులైన వారికి పునరుద్ధరించాలని, ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చేందుకు కూటమి నాయకులు పెన్షన్ మొత్తాన్ని 15వేలు, 6వేల రూపాయలకు ఎవరూ అడగకపోయినా బూటకపు హామీలు ఇచ్చి, అధికారంలోకి రాగానే ఉన్న పెన్షన్లను తొలగించి దివ్యాంగుల కడుపు కొట్టడం ఎంతవరకు న్యాయమని, ఇదేనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెబుతున్న సుపరిపాల? అని సూటిగా ప్రశ్నించారు. కాళ్లు, చేతులు, కళ్ళు కోల్పోయి దయనీయమైన పరిస్థితుల్లో జీవిస్తున్న వికలాంగుల పొట్టకొట్టి, సూపర్ సిక్స్ అంటూ ఇతర వర్గాలకు సొమ్ములను ధారపోయడం ఎంతవరకు సమంజసమని, వికలాంగుల ఉసురు తగులుకొని ఇటువంటి ఫాసిస్టు ప్రభుత్వాలు పతనమయ్యే రోజులు మరెంతో దూరంలో లేవని, రీవెరిఫికేషన్ పేరుతో నిజమైన నడవలేని, చూపులేని, మాట, వినికిడి లేనివారు, చివరకు మానసిక వికలాంగుల పెన్షన్లు కూడా అవినీతి డాక్టర్ల కబంధహస్తాలతో, టార్గెట్ ప్రకారం తొలగించ డం జరిగిందని, వెంటనే వీటన్నిటిని పునరుద్ధరించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, వికలాంగుల సంఘ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో చిన్నయ్య దివ్యాంగుల వద్దకే వచ్చి వారినుంచి వినతిపత్రం స్వీకరించి, పెన్షన్లు కోల్పోయిన వారి పత్రాలను తీసుకుని ప్రభుత్వానికి పంపి, అర్హులైన వికలాంగులకు త్వరితగతిన పెన్షన్లు పునరుద్ధరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్డీవో ఇచ్చిన హామీతో దివ్యాంగులు నిరసన దీక్షను విరమించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని వద్దకు వచ్చి మున్సిపల్ కమిషనర్ రాములుకు వినతిపత్రం అందించి, మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వికలాంగుల పెన్షన్లు పునరుద్ధరించాలని కోరారు. ఈకార్యక్రమంలో వికలాంగుల సంఘాల ఐక్యవేదిక కార్యవర్గ సభ్యులు శీలం సునీల్ కుమార్, రామకృష్ణ, చాగలేటి శివప్రసాద్ చాగలేటి ఉమాదేవి, రామసుబ్బయ్య రామాంజనేయులు, ఈశ్వరయ్య, రవి, అశ్వని, స్వర్ణలత, తులసి, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొక్కోరొకో...ధరలు అధికం

**నిమ్మనపల్లె, ఆగస్టు 25 ప్రభాతవార్త :**

చికన్ ధరలు ఆకాశానంటుతున్నాయి. సామాన్యులకు చికన్ అందుబాటులో లేకుండా పోతోంది. కొనలేం తినలేమంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బాయిలర్ చికన్ కిలో రూ.240లు ధర ఉండగా, నాటుకోడి చికన్ రూ.500లు ధర పలుకుతోంది. నిమ్మనపల్లెలోని బస్టాండు ప్రాంతంలో చికన్‌లో నాలుగు రకాల మాంసం ఉండడంతో చికన్ సెంటర్లలో వివిధ రకాల ధరల బోర్డులను ఏర్పాటు చేశారు. స్కిన్‌లెస్ చికన్, బాయిలర్, బోన్‌లెస్, గిరిరాజా లాంటి చికన్‌లు ఉన్నాయి. వీటితో పాటు నాటికోడి చికన్ కూడా డిమాండ్ ఉండడంతో ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. కోళ్ళు ఉత్పత్తి తక్కువుగా ఉండడం వల్లే ధరలు పెరిగాయంటూ వ్యాపారులు చెబుతున్నారు. ఇక పొట్టేళ్ళు, మేకపోతుల మాంసం కూడా అధిక ధరలకే విక్రయిస్తున్నారు. కిలో మాంసం రూ.800నుంచి 850ల వరకు విక్రయిస్తున్నారు. ఆదివారం రోజు మాంసం క్రయవిక్రయాలు అధికంగా జరుగుతాయి. ఆషాడమాసంలో భారీగా మాంసపు విక్రయాలు జరిగినా, శ్రావణం రావడంతో తగ్గుమొకం పట్టాయి. తిరిగి శ్రావణం వెళ్ళిపోవడంతో వినాయకచవితి పండగ అయిపోగానే మాంసపు ప్రియులు అధికంగా తింటారు. దీంతో రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందని పలువురు చెబుతున్నారు. కోడిగుడ్డుల ధరలు కూడా అధికంగానే ఉంటున్నాయి. కోడిగుడ్డు ధర రూ.7లకు విక్రయిస్తున్నారు. చేపలు ధరలు కూడా ఎక్కువగానే ఉంటున్నాయి. సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. మాంసపు ధరలు ఎక్కువగా ఉండడం వల్ల ప్రజలు కూరగాయలు, ఆకుకూరలపై దృష్టి మళ్ళిస్తున్నారు.



విక్రయానికి ఉంచిన చికెన్

## పులివెందుల అభివృద్ధికి కృషి చేయండి



**పులివెందుల, ఆగస్ట్ 25, ప్రభాత వార్త:**
పులివెందుల అభివృద్ధికి సహకరించాలి అని కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి లు కోరారు. సోమవారం కడప కలెక్టరేట్ నందు మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. పులివెందుల నియోజక వర్గంకు సంబంధించిన పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పులివెందుల ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని గృహ నిర్మాణాలు మరియు నివాస అవసరాల కల్పించాలి అని ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లి లో రహదారుల త్వరిత గతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని అలాగే నియోజక వర్గ వ్యాప్తంగా రహదారుల అభివృద్ధి చేయాలని అలాగే మౌలిక వసతుల విస్తరణ చేయాలని కోరారు. ప్రజల అవసరాలు తీర్చేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## కూటమిపాలనలో మహిళల గౌరవానికి భంగం

**ప్రొద్దుటూరు ఆగస్టు 25 ప్రభాతవార్త**




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 15 నెలల కాలంలో అభివృద్ధి సంక్షేమం పక్కన పెట్టి పాలకులే కీచకులుగా తయారై మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తున్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచపల్లి శివప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రముఖ సినీ నటులు నందమూరి తారక రామారావు మనవడు జూనియర్ ఎన్టీఆర్ తల్లి పై అనంతపురం ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలాంటి చర్యలు తీసుకోలేదని రాచమల్లు తెలిపారు. అనంతపురం టవర్ క్లాక్ దగ్గర ఎమ్మెల్యేచే స్వయంగా క్షమాపణ చెప్పించడం, సస్పెండ్ చేయకపోవడంలో అంతరార్థం ఏమిటని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని విమర్శించినప్పుడు తాను ఖండించానన్నారు. తల్లి ఎవరికైనా తల్లేనన్నారు. ఎన్టీఆర్ తల్లి పాదాలను ఎమ్మెల్యే కన్నీటితో కడిగి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్థాయిని చూడకుండా తప్పు చేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ పట్టణాధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్రెడ్డి, కౌన్సిలర్లు ముదిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, సత్యం, రాగుల శాంతి, గుర్రం లావణ్య, నాయకుడు బీఎన్ఆర్ పాల్గొన్నారు.

## సంచార జాతులు సంస్కృతికి వారధులు



**వేంపల్లి: ఆగస్టు 25 ప్రభాతవార్త:**
విజయవాడలో ఈనెల 30న నిర్వహిస్తున్న సంచార, అర్ధ సంచార విముక్త జాతుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం వేంపల్లిలో భాజపా నాయకులతో సమావేశం నిర్వహించి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంచార జాతులు సదాచార వారసులు సంస్కృతికి వారధులు అని అన్నారు. వీరు దేశవ్యాప్తంగా నల్ల మూలల తిరుగుతూ కళలకు మనుగడ కలిగిస్తూ ఆచారాలకు రూపం ఇచ్చారని తెలిపారు. ఈ సభకు మన జిల్లాలో ఉన్నటువంటి సంచార జాతులైన వారు బుడగజంగాలు, పూసల, దేవరగం ట సాయిబు, దాసరి, దొమ్మరి వడ్డెర ఎరుపుల యానాది, బుడుబుక్కల, పిచ్చి కుంట, సంచార జాతుల వారందరూ పాల్గొని దిగ్విజయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలశాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి లక్ష్మి రెడ్డి, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె. రామచంద్రారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు సుమన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రవియాదవ్ పాల్గొన్నారు.

## ఆధార్ సేవల కేంద్రం ఏర్పాటు

**ఒంటిమిట్ట ఆగస్టు 25( ప్రభాతవార్త)**



మండల ప్రజల సౌలభ్యం కొరకు మండల కేంద్రమైన ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయావరణంలో సోమవారం అధికారులు ఆధార్ సేవల కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ముందుగా అధికారులు ఆధార్ సేవల కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం అధికారులు మండల ప్రజలతో మాట్లాడుతూ మండల ప్రజల సేవలు సులభతరం కోసం కేంద్రంలోని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కేంద్రాలకు వెళ్లకుండా ఒంటిమిట్టలోనే ఆధార్ సేవలను వినియోగించుకోవచ్చన్నారు. ఆధార్ కార్డులోని పేరు సవరణ, బయో మెట్రిక్ వేలిముద్రలు, ఫోన్ నెంబర్ ఆధార్ కార్డుకు లింకు, తల్లిదండ్రుల పేర్లు సవరణ, పుట్టిన తేదీ సవరణ, కొత్త ఆధార్ కార్డు నమోదు, చిరునామా సవరణ, నేత్రపుటాల అప్డేట్, ఈ మెయిల్ ఐడి లింక్, ఆధార్ ,పాన్, బ్యాంకు పాస్బుక్కుల లింకు, ఈ ఆధార్ ప్రింట్ అన్ని సదుపాయాలు ఈ సెంటర్లోనే లభిస్తాయని బయట ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదని కావున ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు తెలియజేశారు.

## ఎరువుల షాపుల ఆకస్మికంగా తనిఖీ

**బద్వేల్ అర్బన్ ,ఆగస్టు 25 , ప్రభాత వార్త**
గోపవరం మరియు బద్వేల్ మండల ఎరువుల దుకాణాలను సోమవారం ఎరువుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ చేసి షాప్ లో ఉన్న సేల్ ప్రైస్ బోర్డు లు, మరియు స్టాక్ రిజిస్టర్, మరియు స్టాక్ ను వారు పరిశీలన చేశారు. ఎరువుల అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే ఎరువులను విక్రయించాలని సూచించారు. ఏమాత్రం ఎక్కువ ధరకు విక్రయించినా దుకాణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇప్పటి నుండి ప్రతి రోజు తనికీలు కచ్చితంగా జరుగుతుంటాయి గుర్తు పెట్టుకొని జాగ్రత్తగా వ్యాపారాలు చేసుకోవాలి లేదంటే షాప్ లుయః మూసుకోవాలన్నారు. ఈ తనికీలలో సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి విజయరావు, బద్వేల్ మండల వ్యవసాయ అధికారి అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరుపుకోవాలి

**పెండ్లిమర్రి, ఆగస్టు 25, ప్రభాతవార్త:**



మండలంలోని ప్రజలు వినాయక చవితి పండగను ప్రశాంత జరుపుకోవాలని సీఐ చల్లని దొర తెలిపారు. సోమవారం మండలంలోని కమిటీ నాయకులను పిలిపించి పలు సూచనలు చేశారు. విగ్రహాల వద్ద విద్యుత్తు సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు. నిమజ్జనం రోజు చిన్న పిల్లలను తీసుకెళ్లరాదని అధిక లోడు ఉంటే ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. అధికంగా సౌండ్ ఉపయోగించే స్పీకర్లు వాడరాదని సూచించారు. ఎవరైనా అల్లర్లకు పాల్పడితే తమకు సమాచారం తెలపాలని తెలిపారు. కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలన

**పులివెందుల,ఆగస్ట్ 25, ప్రభాత వార్త:**



స్థానిక భాకరాపురం లోని అర్బన్ హెల్త్ సెంటర్ నందు అమెరికాలో ఉంటున్న పులివెందుల వాసి తిరుమల రెడ్డి మరియు శంకర్ నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వైయస్ మనోహర్ రెడ్డి సందర్శించి ప్రజలకు అందిస్తున్న చికిత్సల గురించి తెలుసుకున్నారు , స్వయంగా ఆయన కంటి పరీక్షలు చేయించుకొని వారు కల్పిస్తున్న వైద్య సేవలను కొనియాడారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ గతంలో కూడా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి వైఎస్ మనోహర్ రెడ్డి ఎన్నో సౌకర్యాలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమం దిగ్విజయం కావడానికి ఎంతో కృషి చేశారని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మెన్ హాఫీజ్ పట్టణ ఉపాధ్యక్షులు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు రంగాపురం మధు, కొంగనపల్లి రవి, పద్మనాభ రెడ్డి, ఆర్యవైశ్య నాయకులు సాయిబాబు , బాబు, శంకర్ నేత్రాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వయోజన విద్య ఉల్లాస్పై శిక్షణ

**పెద్దమండెం ఆగస్టు 25 ప్రభాతవార్త**



మండలంలోని అడల్ట్ ఎడ్యుకేషన్ వయోజన విద్యపై ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ కార్యకర్తలు డిఆర్డిఏ దోమ అధికారులు ఏపీవో ఏపీఎం ఐసిడిఎస్ సూపర్వైజర్లు హాజరయ్యారు ఈ సందర్భంగా గ్రామాల్లో చదువుకుంటూ నిలిపేసిన వారికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంపీడీవో శ్రీధర్ అన్నారు రోజుకు సాయంత్రం వేళల్లో ఒక గంట పాటు పెద్దలకు చదువు రాని వారికి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు ఎందులో వెలుగు సిబ్బంది ఎన్ ఆర్ జి ఎస సిబ్బంది పాల్గొని వారికి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ప్రతి గ్రామంలో చదువుపై ఆసక్తి కలగా 18 నుంచి 60 సంవత్సరాల వరకు కల వారిని ఎంపిక చేసుకొని వారికి విద్యను అందించే విధంగా గ్రామంలో చర్యలు తీసుకోవాలని వీటి బాధ్యత వెలుగు సిసి ల ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది చేపట్టాలని కోరారు.

## తిరుపాల్ రెడ్డిని విమర్శిస్తే పుట్టగతులు ఉండవ్

**పులివెందుల, ఆగస్ట్ 25, ప్రభాత వార్త:**



బిజెపి నాయకుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డిని విమర్శిస్తే పుట్టగతులు ఉండవని ఆ పార్టీ నాయకులు అనిల్, శివ, తరుణ్, బాబావలీలు పేర్కొన్నారు. ధ్రువను విమర్శించే హక్కు లేదంటూ ఆ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఖాదర్ ఓ పత్రిక ద్వారా చేసిన ప్రకటన పట్ల స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలలో పార్టీలు మారడం సహజం అనే విషయం ఖాదర్ కు తెలియకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎక్కడ ఏ పార్టీ పెట్టింది ప్రస్తుతం ఏ పార్టీలో కొనసాగుతుందో తెలుసుకుంటే మంచిదన్నారు. తిరుపాల్ రెడ్డి రాజకీయాలలో ఎదుగుదల చూసి ఓర్వలేక విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. రాష్ట్రాన్ని అశాస్త్రీయంగా విభజించడం వల్లనే కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు నిలువ నీడ లేకుండా చేశారన్న సంగతి ఖాదర్ గుర్తుపెట్టుకోవాలన్నారు. పులివెందుల జడ్పిటిసి ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగానే జరిగాయన్నారు. ఆడ లేక మద్దెలవోడు అన్న చందంగా వాళ్ల పార్టీ అభ్యర్థికి డిపాజిట్ రాకపోతే ఇతరులపై నిందలు వేయడం బావ్యం కాదన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందని ఈ విషయాన్ని ఎప్పుడైనా ఎక్కడైనా నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామంటూ సవాల్ విసిరారు. నీతి నిజాయితీగా వ్యవహరిస్తూ ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్న తిరుపాల్ రెడ్డిని విమర్శిస్తే ప్రజలు క్షమించరని వారు హితవు పలికారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన సీఐ

**పెండ్లిమర్రి, ఆగస్టు 25, ప్రభాతవార్త:**



మండలంలోని వెల్లటూరు, పెండ్లిమర్రిలో సోమవారం ఎరువుల దుకాణాలను తనిఖీ చేపట్టినట్లు సీఐ చల్లని దొర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక రేట్లకు యూరియా, విత్తనాలు తదితర వాటిని అమ్మరాదని డీలర్లను హెచ్చరించారు. అలాగే సకాలంలో విత్తనాలను రైతులకు పంపిణీ చేయాలని ఎరువులను పక్క దారి పట్టిస్తే క్రిమినల్ చర్యలు తప్పవన్నారు. ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఎరువుల దుకాణాలలోని రికార్డులు పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

**కలికిరి, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
మండలంలోని పల్లవోలు పంచాయతీ, జేఎన్టీయూ కళాశాల సమీపంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపై కలికిరి సీఐ అనిల్కుమార్ విస్తృత దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 15 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 27520 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుళ్లు రాజేంద్రప్రసాద్, మదనమోహన్రెడ్డి, మహ్మద్ అలీ, కానిస్టేబుళ్లు ఎల్.రాజా, వెంకటరమణ, గిరిప్రసాద్ పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీలు...




**ఖాజీపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
ఖాజీపేట మండలంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు మరియు విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఖాజీపేట మండల వ్యవసాయ అధికారిణి నాగార్చనతో కలసి కడప విజిలెన్స్ ఆర్వోఈఓ శ్రీనివాస రావు, విజిలెన్స్ డి.సి. పి.ఓ గీతా వాణి, పోలీసు శాఖ నుండి కడప సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మరియు వ్యవసాయ శాఖ కడప సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్వి సురేష్ కుమార్ రెడ్డిలు పాల్గొని ఖాజీపేట మండలంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖి చేసి ఎరువులు అధిక ధరలకు అమ్మినట్లయితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని దుకాణదారులకు ఆదేశించారు. ఇప్పటివరకు ఎటువంటి యూరియా కొరత రాలేదని సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ కుమార్ రెడ్డి తెలియజేశారు. అలాగే అధిక ధరలకు విక్రయించినట్లు రుజువైతే వారి లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతులు రసాయనిక ఎరువులను అవసరం మేరకు మాత్రమే వినియోగించాలని తెలియజేశారు. అధికంగా యూరియా పంటలకు వేసినట్లయితే చీడపీడల ఉధృతి పెరుగుతుందని దీనివల్ల రైతులు దిగుబడి తగ్గి, నష్టపోతారని తెలియజేశారు. రైతులకు నానో యూరియా అందుబాటులో ఉందని నానో యూరియాను పంటలకు పై పాటుగా పురుగు మందులతో కలిపి పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. కావున రైతులెవరు యూరియా కొరత ఉందని ఆందోళన చెందనవసరం లేదని రైతు సేవా కేంద్రాలలోనూ మరియు ప్రైవేటు డీలర్ల వద్ద అవసరం మేరకు పంపిణీ చేస్తారని తెలిపారు.

## మల్లికార్జున స్వామి అన్నదాన ట్రస్ట్ కు విరాళం

**తంబళ్లపల్లె ఆగస్టు 25 ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె శ్రీ మల్లికార్జున స్వామి అన్నదాన ట్రస్టుకు రూ 17 లక్షలు విరాళం అందింది. మండలంలోని ఎర్ర సానిపల్లి సర్పంచ్ సుగుణ, వీరభద్ర కుటుంబ సభ్యులు మల్లయ్యకొండ మల్లికార్జున స్వామి అన్నదాన ట్రస్టుకు సోమవారం రూ 17 లక్షలు ట్రస్ట్ సభ్యులు సుధాకర్ రెడ్డి, రమణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మురళి లకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ మల్లయ్య కొండ మల్లికార్జున స్వామి భక్తులకు అన్నదానం చేస్తున్న అన్నదాన ట్రస్టుకు విరాళం అందజేయడం మా పూర్వజన్మ సుకృతమని తెలిపారు. దాతల దాతృత్వం పై ట్రస్టు సభ్యులు కొనియాడారు.

## వాహనదారులకు రికార్డులు లేనిచో జరిమానా



**సుండుపల్లె, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
వాహనదారులు నియమ నిబంధనలు తప్పక పాటించాలని లేనిపక్షంలో జరిమానాలు మరియు శిక్షలకు గురికావలసి వస్తుందని సుండుపల్లె ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని బైరాగుట్ట సమీపంలో సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా రికార్డులు సరిగా లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. వాహనాల యొక్క రికార్డులు తప్పనిసరిగా వాహనాలలోనే ఉంచుకోవాలని, హెల్మెట్ లేని ప్రయాణం నేరమని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహన దారులను హెచ్చరించారు.ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా మురళీకృష్ణ..

**కడప కార్పొరేషన్ ఆగస్టు 25 ప్రభాతవార్త:**
తెలుగు గంగ ప్రాజెక్ట్ ఆళ్లగడ్డ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా మురళీకృష్ణ పదోన్నతి పొందారు. కడప అన్నమయ్య ప్రాజెక్ట్ కడప సబ్ డివిజన్ లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. సోమవారం తెలుగు గంగ ప్రాజెక్టు ఆళ్లగడ్డ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో మైనర్ ఇరిగేషన్లో డిఈఈగా పని చేశారు. అలాగే నీటిపారుదుల శాఖలో పళ్ళు ప్రాజెక్టులో పని చేసి పై అధికారుల ప్రశంశలను పొందారు.

## వినాయక మంటపాలకు అనుమతులు తప్పనిసరి

**చిట్వేలి, ఆగస్టు 25, ప్రభాతవార్త:**



ఈనెల 27న వినాయక చవితి సందర్భంగా గ్రామాలలో ఏర్పాటుచేసే వినాయకుని విగ్రహాల మంటపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని స్థానిక ఎస్సై నవీన్ బాబు అన్నారు. సోమవారం తాను మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి గ్రామం నుంచి సంబంధిత ఉత్సవ కమిటీ సభ్యులు తమ వివరాలను తెలియపరచి అనుమతి పొందాలన్నారు. సినిమా పాటలు, డీజే ఏర్పాటు, అశ్లీల నృత్యాలు నిషిద్ధమని తెలిపారు, ఎలాంటి ఇబ్బందులు జరిగినా కమిటీ సభ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. 311 రోజులు పాటు నిర్వహించే గణపతి ఉత్సవాలలో నిమజ్జన సమయంలో ముందస్తు సమాచారాన్ని తమకు తెలపాలని కోరారు. బాణాసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, నిమజ్జన సమయంలో పిల్లలను దూరంగా ఉంచాలన్నారు. చుట్టుపక్కల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విగ్రహ ఏర్పాట్లు ఉండాలని, వివాద రహితంగా కార్యక్రమం నిర్వహించాలని ఎస్సై నవీన్ బాబు తెలిపారు.

## పండుగను ప్రశాంతంగా జరుపుకుందాం



**రాజుపాలెం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
వినాయక చవితి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోనుటకు అన్ని శాఖల అధికారులు సమన్వయతో తగు చర్యలు చేపట్టాలని ఇంచార్జ్ తాసిల్దార్ గంగయ్య తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం రెవిన్యూ, మండల పరిషత్, అగ్నిమాపక, పోలీస్, విద్యుత్, విద్యాశాఖ, ఆరోగ్య శాఖల అధికారులతో తాసిల్దార్ గంగయ్య సమావేశం నిర్వహించి గ్రామాలలో వినాయక మండపాల వద్ద ఎటువంటి ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పండుగ లో వినాయక మంటపాలు నిర్వహణ, ఊరేగింపులు, నిమజ్జనం వంటి కార్యక్రమాలను అన్ని శాఖల అధికారులు పర్యవేక్షించి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా కుందూ నది వెల్లాల, వెలవలి, టంగుటూరు వంతెన దగ్గర గట్టి బందోబస్తు, విద్యుత్ దీపాలు అమర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి షాకీర్ అలీ ఖాన్, డిప్యూటీ తాసిల్దార్ మనోహర్ రెడ్డి, అగ్నిమాపక అధికారి బసవేశ్వర్ రెడ్డి, ఎస్సై కత్తి వెంకటరమణ, విద్యుత్ ఏఈ వేణుగోపాల్, ఎంఈఓ రామస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

**పులివెందుల, ఆగస్ట్ 25,ప్రభాత వార్త:**
పులివెందుల వ్యవసాయ డివిజన్ లోని పులివెందుల పట్టణంలో ఉన్న ఎరువుల దుకాణాల పైన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం వ్యవసాయ శాఖ ,పోలీస్ డిపార్ట్మెంటు మరియు విజిలెన్స్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా తనిఖీకు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఏడు ఎరువుల దుకాణాల పైన తనిఖీలు నిర్వహించగా ఇందులో ఆయా దుకాణా లలో సబ్సిడీ ద్వారా రైతులకు అందే ఎరువులు ముఖ్యంగా యూరియా, డిఏపి, ఎంఓపి, కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించిన అమ్మకాలు కొనుగోలు వివరాలను ముఖ్యంగా యూరియాకు సంబంధించి స్టాక్ వివరాలు మరియు రైతులకు అమ్మిన వివరాలను సంబంధిత స్టాక్ రిజిస్టరు మరియు రసీదులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ఫారం ఓ మరియు గోడౌన్ వివరాలను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ఆయా ఎరువుల దుకాణదారులు రైతులకు అమ్మిన వివరాలు పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా వివిధ కారణాల చేత అక్కడున్న లోపాలను గుర్తించి అందులో ఏడు దుకాణాలకు సంబంధించి సుమారు 47 లక్షల రూపాయలు విలువ చేసి వివిధ రకాల ఎరువులను తాత్కాలికంగా వాటి అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్వి రమణ అదేవిధంగా విజిలెన్స్ డిపార్ట్మెంట్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ మరియు స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి సరుకులు వితరణ



**దువ్వూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బుక్కాయి పల్లె గ్రామానికి చెందిన తీట్ల శాంతమ్మ కుటుంబానికి కడపకు చెందిన మోడెం ఆది విష్ణు భార్య స్వాతి సోమవారం సరుకులు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఒక నెలకు సంబంధించి 25 కేజీల బియ్యం, కిరాణా సరుకులు మొత్తంను డిప్యూటీ ఎంపీడీఓ హరికృష్ణ, ఎంపీడీఓ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీధర్ యాదవ్, అన్నపుశాస్త్రులపల్లి కార్యదర్శి సంపత్ కుమార్ మరియు సంక్షేమ కార్యదర్శి విజయ్, చైతన్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు ఉచితంగా ఎరువులు పంపిణీ



**సుండుపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కొలిమి మిట్టబిడికి, వాన రాచపల్లి బిడికి, ఎగువ బిడికి, ఉప్పరపల్లె లోని గిరిజన రైతులకు నాబార్డ్ ఆర్థిక సహకారంతో ఆర్ హెచ్ జి బి ఎం ఎస్ ఎస్ ఆధ్వర్యంలో 200 బస్తాలు వేప పిండి ఎరువులు పంపిణీ చేయడం జరిగిందని కడప డిడిఎం విజయ విహారి తెలియజేశారు. ఆర్ హెచ్ జి బి ఎం ఎస్ ఎస్ జనరల్ సెక్రటరీ బివి రత్నం మాట్లాడుతూ నాబార్డ్ మా తోట క్రింద మొక్కలు నాటుకున్న రైతులకు ఈ ఎరువులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మరియు అలసంద అనప కాకర విత్తనాలను అందజేయడం జరిగిందన్నారు. గిరిజనులు నాటుకున్న మొక్కలను, పనులను డిడిఎం పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఈ కోఆర్డినేటర్ బాబు, వీర నాగయ్య, చంద్రనాయక్ పాల్గొన్నారు

## ప్రజల సమస్యలను పరిష్కరించాలి




**దువ్వూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వివిధ రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజల నుండి వచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. ఎక్కువగా తమ భూములు ఆన్లైన్ కాలేదని అలాగే రీ సర్వేలో తక్కువగా చూపిస్తున్నాయని పలువురు రైతులు వినతి పత్రాలు అందజేశారు. వాటిని సంబంధిత విఆర్ఓలకు పంపి పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి హరికృష్ణ, ఏఈలు సుబ్రహ్మణ్యం, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుని మృతదేహం లభ్యం

**దువ్వూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామం వద్ద ఆదివారం ప్రమాదవశాత్తు కేసీ కాలువలో పడి గల్లంతైన నాదెళ్ల షఫిక్(15) మృతదేహం సోమవారం లభించింది. జిల్లెల్లకు సమీపంలోని ఏకోపల్లె తూము వద్ద కేసి కాలువలో శవం ఉండగా పోలీసులు, బంధువులు గుర్తించారు. బాలుని మృతదేహాన్ని బయటికి తరలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు.

## యూట్యూబ్ ఆదిశేషు పై దాడి

### పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన శేషు

**పులివెందుల, ఆగస్ట్ 25, ప్రభాతవార్త:**



యూట్యూబర్ సుంకేసుల ఆదిశేషు పై టిడిపి మూకలు దాడి చేశారనీ పోలీసులకు పిర్యాదు చేశారు. సోమవారం పట్టణంలోని కెనరా బ్యాంక్ సమీపంలో ఉన్న ఒక ఎలక్ట్రికల్ షాప్ దగ్గర .ఆర్ తిమ్మలపల్లెకు చెందిన టిడిపి నాయకుడు విశ్వనాథరెడ్డి దాడి చేసి కారును ధ్వంసం చేశారని ఆదిశేషు తెలిపారు. ఈ దాడి లో ఎడమ చేయి విరిగినదని అలాగే తలకి గాయాలయ్యాయి అని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ జెడ్పిటీసీ ఉప ఎన్నికల్లో వైఎస్సార్సీపీ తరుపు ప్రచారం చేసినందుకే దాడి చేశారన్నారు. అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరారనని చికిత్స అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చి సీఐ,ఎస్ఐ ఎవరూ లేక ఏఎస్ఐ సిద్ధార్థ కి ఫిర్యాదును చేశాననీ శేషు తెలిపారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి న్యాయం చేయాలని పోలీసులను కోరారు.

## ఎర్రచందనం కేసులో నిందితునికి జైలు శిక్ష

**బద్వేల్ అర్బన్ , ఆగస్టు 25 ,ప్రభాతవార్త**
బద్వేల్ రేంజ్ పరిధిలో గతంలో 27 కిలోల బరువున్న ఎర్రచందనం దుంగలను తరలిస్తున్న బి. మఠం మండలం, అగ్రహారం గ్రామానికి చెందిన మోరా నాగేశ్వరరావును అదుపులోకి తీసుకున్నారు . అనంతరం కోర్టులో హాజరు పరిచారు. ఈ మేరకు ఆర్ఎస్ఎస్ అదనపు జిల్లా కోర్టు కమ్ సెషన్స్ కోర్టులో సోమవారం వెలువడిన తీర్పు మేరకు నిందితునికి ఒక సంవత్స్నర సాధారణ జైలు శిక్ష మరియు రూ. 4,000/ జరిమానా విధించినట్లు ఫారెస్ట్ సిబ్బంది తెలిపారు

## జయప్రదం చేయండి

**బద్వేలు, ఆగస్టు 25, ప్రభాతవార్త**
బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మిద్దెల వారి పాలెం వీధిలో ఉన్న పోలేరమ్మ ఆలయ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు ఉదయం నుంచి పోలేరమ్మకు ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు వివిధ పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు . అలాగే మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



పరిష్కార వేదిక ఫిర్యాదులను స్వీకరించారు.

## యూరియా ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు



ముద్దనూరు. ఆగస్టు 25. ప్రభాతవార్త:
మండల పరిధిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో సోమవారం నాడు డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల ఎరువు దుకాణాల డీలర్లతో ఏడీఏ రామ మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు యూరియా కొరతను సృష్టిస్తే ఆ దుకాణదారులపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎరువుల నియంత్రణ చట్ట ప్రకారం వ్యాపార లావాదేవీలు కొనసాగించాలని సూచించారు. వ్యవసాయ సిబ్బంది సూచనల మేరకే రైతులు యూరియా పంట పొలాలపై ఉపయోగించాలని రైతులకు తెలిపారు. అనంతరం పట్టణ పరిధిలోని ఎరువు దుఖానాలను ఏడిఏ, సిఐ దస్తగిరి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి దుకాణాలలోని రికార్డులను పరిశీలించి, రైతులకు కృత్రిమంగా ఎరువుల కొరతను సృష్టించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పై మైనుద్దీన్, ఏవో వెంకటకృష్ణారెడ్డి, డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన నాయకుల అర్జీకి స్పందన

పెనగలూరు ఆగస్టు 25 ప్రభాతవార్త



2021 సంవత్సరంలో అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయినపుడు ఆ వరద నీటి ధాటికి తెగిపోయిన పెనగలూరు చెరువుకు మరమ్మత్తులు చేపట్టవలసిందిగా పెనగలూరుకి చెందిన జనసేన నాయకులు ఏనుగుల శివ, అలిశెట్టి నవీన్ రాజ్, అబ్దుల్ మోషీద్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వినతి పత్రాలు పంపారు. పంపిన లేఖకు స్పందించిన సీఎంఓ కార్యాలయం సంబంధిత అధికారులకు సమస్య పరిష్కరించవలసిందిగా ఆదేశాలు జారీ చేసింది. ఈ చెరువు సమస్య ప్రస్తుతం పురోగతిలో ఉందని సంబంధించిన ప్రక్రియ జరుగుతుందని సాధ్యమైనంత వేగంగా పనులు జరిగేవిధంగా ఉన్నతాధికారులకి అంచనా పంపుతామని ఇర్రిగేషన్ జే ఈ బాబు హామీ ఇవ్వడం జరిగింది.

## మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం



తొండూరు ఆగష్టు 25 ప్రభాతవార్త:
తొండూరు గ్రామంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి రోజూ సుమారు 90 నుండి135 మందికి పైగా వచ్చిన రోగులను పరీక్షలు నిర్వహించి ఉచితంగా వైద్యం అందిస్తున్నామని డాక్టర్ హారీఫ్ పుల్లా అన్నారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న సేవలు పొందాలన్నారు హాస్పిటల్ కి వచ్చిన రోగులకు బిపి షుగర్తదితర పరీక్షలు ఉచితముగా నిర్వహించి,రోగులకు సూదిమందులు మాత్రలు పంపిణీ చేస్తామన్నారు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎవరైనా ఇక్కడికి వచ్చి వారి యొక్క ఆరోగ్య పరీక్షలను ఉచితంగా తెలుసుకొని డాక్టర్ చెప్పినటువంటి సలహాలు సూచనలు పాటిస్తూ వారు రాసి ఇచ్చిన ప్రకారము మందులను వాడాలని తెలిపారు. ఏవైనా ఆరోగ్యము సరిగ్గా లేనప్పుడు అవి చిన్నగా ఉన్నప్పుడే వాటిని పరిష్కరించుకొని తగు సూచనలను పాటిస్తూ ఉంటే జరగబోవు దినములలో అవి పెద్దవిగా కాకుండా నయమవుతాయని డాక్టర్ ఆరిఫ్ల తెలియజేశారు.

## సూపర్ సిక్స్ పథకాల విజయవంతం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

పీలేరు ఆగస్టు 25 ప్రభాతవార్త :
సూపర్ సిక్స్ పథకాల విజయవంతం కార్యక్రమం పీలేరు మార్కెట్ యార్డ్ ఆవరణలో జరగనున్నట్లు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరు తరలిరావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సోమవారం పీలేరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు చేరువయ్యాయని, ప్రజల్లో మంచి స్పందన వచ్చిందని విజయవంతం కార్యక్రమాన్ని పీలేరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో ఆగస్టు 30వ తేదీ ఉదయం 9:30 లకు ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, కూటమి శ్రేణులు, మహిళలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు అనుబంధ సంఘాలు, నాయకులు, గ్రామ మరియు పట్టణ అధ్యక్షులు కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, మరియు బూత్ కన్వీనర్లు, క్షేత్రస్థాయిలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కోరారు.

## దేవాలయ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేయాలి



ప్రొద్దుటూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త
ప్రొద్దుటూరు పట్టణం బొల్లవరంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థాన అభివృద్దే లక్ష్యంగా నూతన ధర్మకర్తల మండలి కృషి చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఆలయంలో ధర్మకర్తల మండలి నూతన చైర్మన్గా దాదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పాలకమండలి సభ్యులుగా పి.రాధ, జి.రాజేశ్వరి, సి.సావిత్రి, ఆర్.ప్రసాద్, జి.శివనాగిరెడ్డి, వై.శ్రీనివాసుల రెడ్డి, ధనుంజయ శర్మ, ఎక్స్ అఫీషియో మెంబర్ గా లక్ష్మినారాయణ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని విషయాలు దైవాను గ్రహంతోనే జరుగుతాయని , ప్రతి ఒక్కరూ దేవునికి దగ్గరయ్యే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రాఘవరెడ్డి, బచ్చల పుల్లయ్య, సురేష్ నాయుడు, నంద్యాల కొండారెడ్డి, ఇ.వి.సుధాకర్రెడ్డి, వి.ఎస్. ముక్తియార్, ఆసం రఘురామి రెడ్డి, బేపారి జాకీర్, నల్లబోతుల నాగరాజు, పల్లేటి చంద్రశేఖర్ రెడ్డి, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్, వద్ది బాలుడు, స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ రమణ, యనమల సుబ్బారెడ్డి, యనమల రాజా, ధనిరెడ్డి శ్రీధర్ రెడ్డి, 26వ వార్డు టిడిపి నాయకులు తలారి రమేష్ కాచన శ్రీనివాసుల రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నియంత్రించాలి

ప్రొద్దుటూరు ఆగస్టు 25 ప్రభాతవార్త



ప్రొద్దుటూరులోని వ్యాపార వాణిజ్య సముదాయాల అందరి సహకారంతో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నియంత్రించే చర్యలకు శ్రీకారం చుట్టాలని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి పేర్కొన్నారు సోమవారం స్థానిక మున్సిపల్ సభ భవనంలో ప్లాస్టిక్ నిషేధం హోమ్ కంపోస్టు పై మెప్మా ఆర్పీలు వ్యాపార వాణిజ్య సముదాయాల ప్రతినిధులు సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఆర్ పి కి హోమ్ కంపోస్టు పై టార్గెట్ ఇవ్వబడుతుందన్నారు ప్రతి ఆర్పి ఇంటింటికి వెళ్లి తడి చెత్త ఆధారంగా ఎరువు తయారీ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. హోటల్లు కళ్యాణ మండపాలు ప్లాస్టిక్ నిషేధాన్ని పూర్తిగా అమలు చేయాలన్నారు. స్వచ్ఛందంగా ప్రజలు వ్యాపారవేత్తలు ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరుకు సహకరించాలని కోరారు కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు సానిటరీ ఇన్స్పెక్టర్లు నూర్ భాషా సుబ్బరాయుడు సునీత మెప్మా సీఎం మహాలక్ష్మి సి.ఓలు పలు హోటల్లు కళ్యాణ మండపాల యజమానులు పాల్గొన్నారు

## మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ

ప్రొద్దుటూరు ఆగస్టు 25 ప్రభాతవార్త
ప్రొద్దుటూరు పట్టడానికి చెందిన ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా పర్యావరణం పరిరక్షణలో భాగంగా ప్రొద్దుటూరు మరియు పరిసర ప్రాంత ప్రజలకు స్థానిక శివాలయం వీధిలోని వివి ఎస్ హాల్ ఎదురుగా నెక్స్ట్ షో రూమ్ వద్ద మట్టి వినాయక విగ్రహాలు 26వ తేదీ మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు పంపిణీ చేస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు బైసాని సత్యనారాయణ తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు గత నాలుగు సంవత్సరముల నుండి పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రజలకు మా సంస్థ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## బాలుని మృతదేహానికి స్పాట్ పిఎం

మదనపల్లె క్రైమ్ ఆగస్టు 25 ప్రభాతవార్త
కురబలకోట మండలం, అంగళ్ళు పెద్ద కటవలో రెండేళ్ల బాలుడు అనుమానాస్పదస్థితిలో మృతి చెందడం ఆలస్యంగా వెలుగు చూసింది. మృతుని తల్లి బార్గవి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముదివేడు పోలీసులు సోమవారం మృత శిశువుకు స్పాట్ పీఎం నిర్వహించారు. ఆ వివరాలు... మదనపల్లె బసినికొండలో ఉండే దంపతులు భార్గవి, చిన్నరెడ్డప్పలకు ఒక్కగా నొక్క కొడుకు శ్యాంకృష్ణ(02) భార్గవి 15 రోజుల క్రితం పెద్దకటవలోని పుట్టినింటికి వెళ్ళింది. రాత్రి కుటుంబీకులతో కాలక్షేపంచేసింది. మరుసటి రోజు పక్కింటి నీటి సంపులో కొడుకు శవమై ఉండడంతో గుర్తించి అంత్యక్రియలు నిర్వహించారు. అయితే తన బిడ్డ అనుమానాస్పద స్థితిలో చనిపోయాడని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, ముదివేడు ఎస్పై దిలీప్ కుమార్ మృతశిశువుకు స్పాట్ పిఎం నిర్వహించారు. మరిన్ని వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

## చెత్త సేకరణను పరిశీలించిన ఎంపీడీవో

నిమ్మనపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త



నిమ్మనపల్లి గ్రామపంచాయతీ నందు గల పెద్ద రాజులపల్లి చెత్త సమీకరణ పరిశీలించిన ఎంపీడీవో మరియు డిప్యూటీ ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి నాగరాజ్ మరియు గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల లోపు ప్రతిరోజు చెత్తను సమీకరించాలని సమీకరించిన చెత్తను ఎస్ డబ్ల్యూ పిసి కు చేర్చాలని అక్కడ చెత్త నుండి ఎరువులను తయారు చేయాలని మరియు వర్షాకాలంలో నిలువ ఉన్న గుంతలను పుడిచివేయాలని ప్రతి గ్రామమందు సాయంకాలం ఫాగింగ్ చేయాలని అందరూ పంచాయతీ సెక్రటరీలకు ఆదేశించడం అయినది.

## శివయ్యకు ప్రత్యేక పూజలు

రామసముద్రం ఆగస్టు 25 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని శ్రీ చంద్రశేఖర స్వామి ఆలయంలో శివయ్యకు సోమవారం రోజున స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు బాలస్వామి ఉదయం ఆలయ శుద్ధి చేసి స్వామి వారికి పంచామృత రుద్రాభిషేకము నిర్వహించారు. అనంతరం స్వామివారికి పుష్పాలు అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని భక్తులకు దర్శనం కల్పించి భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నిత్య అన్నదానానికి కూరగాయలు వితరణ

రామసముద్రం ఆగస్టు 25 ప్రభాతవార్త
రామసముద్రం మండలం ఎల్లంపల్లెకి చెందిన అమర్నాథ్రెడ్డి, మిషన్ రెడ్డెప్పరెడ్డి కుటుంబ సభ్యులు ఎనిమిది టన్నుల కూరగాయలను తిరుమల తిరుపతి దేవస్థానం కు విరాళంగా సమర్పించారు. వారు మాట్లాడుతూ ప్రతి రోజు తిరుమలలో జరిగే నిత్య అన్నదానానికి మావంతు స్వామి వారికి కూరగాయలు ఇస్తున్నామని చెప్పారు. ఆదేవ దేవుడు వెంకన్న ఆశీస్సులు, అనుగ్రహంతో తమ పంటలు బాగా పండి సుఖ సంతోషా లతో ఉండాలని వేడుకుంటున్నట్లు వారు తెలిపారు.

## స్వామిత్వపై సమావేశం

రామసముద్రం ఆగస్టు 25 ప్రభాతవార్త



ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం స్వామిత్వపై అధికారులతో ఎంపిడిఓ గపూర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓలు, మండల సర్వేయర్, సచివాలయం సర్వేయర్లు, వివో లీడర్లు ఏపీఓ మాధవి,ఏపీఎం సాంబశివ, విద్యుత్ శాఖ అధికారి మస్తాన్ వల్లి పాల్గొన్నారు. సదరు సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ చేయాలని,జిల్లా అధికారులుచే ఐవిఆర్ఎస్ కాల్స్ వచ్చినప్పుడు అందరు 1 నొక్కాలని స్వామిత్వ సర్వే ప్రతి ప్రభుత్వఉద్యోగి స్టార్ట్ చేసి కంప్లీట్ చేయాలని సర్వేయర్లు అన్ని గ్రామాలకు తక్షణమే వెళ్లి గ్రామకంఠం, ఎక్స్టెంటెడ్ సరిహద్దులు సరి చేసి ఇవ్వాలని వారికి తెలియజేసారు.ఈ సమావేశంలో పాల్గొన్నా ఎంపిడిఓ గపూర్, ఏపీఓ మాధవి, విద్యుత్ ఏఈ మస్తాన్ వల్లి, ఆర్డబ్ల్యూఎస్ రియాజ్, ఏపీఎం సాంబశివ, గంగాధర్ రెవిన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది వివో లీడర్లు పాల్గొన్నారు.

## ఎంపికి బెయిల్ రావాలని పూజలు

మదనపల్లె, ఆగస్టు 25 ప్రభాతవార్త :



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మదనపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ నిస్సార్అహ్మద్ రాజంపేట ఎంపి మిథున్రెడ్డికి బెయిల్ రావాలని ప్రత్యేక పూజలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మదనపల్లె రూరల్ మండలం వేంపల్లి మల్లయ్యకొండ మల్లికార్జునస్వామి సన్నిదిలో ఎంపికి బెయిల్ రావాలంటూ నిస్సార్అహ్మద్తో పాటు వైసిపి నాయకులు కలసి 101 టెంకాయలు కొట్టడం జరిగిందన్నారు. మల్లికార్జున స్వామి ఆశ్సీసులతో త్వరగా బెయిల్ రావాలని మొక్కుకొన్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి అక్రమ కేసులు ఎన్ని పెట్టిన ప్రజల్లో అభిమానం తగ్గదన్నారు. అక్రమ కేసులు నమోదు చేసి ప్రజానాయకుడు మిథున్రెడ్డిని జైలుకు పంపించడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునెప్ప కాలనీలో సమస్యలు తీర్చండి

### తహాశీల్దార్‌కు విన్నవించిన స్థానికులు

మదనపల్లె, ఆగస్టు 25 ప్రభాతవార్త :
మదనపల్లె పట్టణం మునెప్ప కాలనీ, గంగోత్రి కళ్యాణ మండపం వెనుక వైపు ఉన్న నివాస ప్రాంతవాసులు మురుగునీటి కాలువలు, దారి లేకుండా ఉండడంతో ఇబ్బంది పడుతున్నట్లు విన్నవించారు. సోమవారం ఈ మేరకు సమస్య ఉన్న ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు మున్సిపల్ కమీషనర్, తహాశీల్దార్లకు ఫిర్యాదు చేశారు. కాలనీలో ఉంటున్న పురుషోత్తం మాట్లాడుతూ అమ్మచెరువు నుంచి వచ్చే నీరు నీరుగుట్టవారిపల్లె, మునెప్పకాలనీ మీదుగా లింగిశెట్టిచెరువులోకి వర్షపు నీరు వెళ్ళడం జరుగుతుందన్నారు. కాలనీ చివరన ఉన్న భూ యజమాని విజయేంద్ర కంచి ఏర్పాటు చేయడం వల్ల దారి లేకుండా పోయిందన్నారు. అంతేకాకుండా ఎన్నో ఏళ్ళుగా ఉన్న మురుగునీటి కాలువను తొలగించారన్నారు. దీంతో నివాస ప్రాంతాల నుండి వచ్చే మురుగునీరు దిగువకు వెళ్ళకుండా తాము నివాసం ఉంటున్న ప్రదేశంలోనే నిల్వ ఉంటున్నట్లు పేర్కొన్నారు. మురుగునీరు వల్ల దుర్వాసన వస్తుందని, దోమల బెడద అధికంగా ఉందని తెలిపారు. దారి లేకపోవడం వల్ల పలు సమస్యలు ఎదర్కొంటున్నట్లు వాపోయారు. తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలని స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ కమీషనర్, తహాశీల్దార్ కాలనీను సందర్శించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## దళిత సమస్యలు పట్టించుకోని తాసిల్దార్




తాసిల్దార్ తో మాట్లాడుతున్న ముల్లంగి చంద్రయ్య

కెవిపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త :
మండలంలో అత్యధికంగా దళిత గిరిజన ప్రాంతాలు ఉన్నాయి. ఈ మండలంలో దళిత గిరిజన భూ సమస్యలపై పట్టించుకోని తహసిల్దార్ పలు సమస్యలపై తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లిన పలు సందర్భాల్లో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సమావేశంలో పౌర హక్కుల దినోత్సవం పలు సమావేశాలు తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోని తహసిల్దార్పై ఉన్నత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ ముల్లంగి చంద్రయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దళితల యానాదులపై దాడి చేసి కొట్టిన పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగలేదు. ఉన్నత అధికారి విచారణ జరిపి దళిత గిరిజనులకు న్యాయం చేయాలని వారు కోరారు సమావేశంలో రాయలసీమ కన్వీనర్ శ్రీనివాసులు ఆంజనేయులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు విఆర్ఓగా శ్రీనివాసులు

పీలేరు ఆగస్టు 25 ప్రభాతవార్త :



కురబల కోట మండలంలో గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తూ గత 15 రోజుల క్రితం రెవెన్యూ అధికారుల బదిలీలో భాగంగా పి శ్రీనివాసులు ను పీలేరు మండలం మేళ్లచెరువు గ్రామ రెవెన్యూ అధికారిగా బదిలీ చేయడంతో ఆయన సోమవారం తమ నియామక పత్రాన్ని తహసిల్దార్ కు అందజేసి బాధ్యతలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలపై ఉన్నత అధికారులు మండల రెవెన్యూ అధికారి ఆదేశాల మేరకు పనిచేస్తానని ఆయన అన్నారు.

## పీ.ఆర్.సీ అమలుతో పాటు ఐఆర్ ప్రకటించాలి

పీలేరు ఆగస్టు 25 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

ఉద్యోగ ఉపాధ్యాయులకు పీ.ఆర్.సీ అమలుతో పాటు ఐఆర్ ప్రకటించాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పీలేరు పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో యుటీఎఫ్ స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ సందర్బంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాబిర్, కోశాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వమని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లిస్తామని, పీఆర్సీని అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పటికి ఏడాది దాటినా ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తోందని ఆరోపించారు. 12వ పి.ఆర్ సి.ని వెంటనే ప్రకటించాలని, ఈలోపు ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలని, పిఎఫ్, ఏపిజియల్ఐ రుణాలు, ఇయల్ లను తక్షణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పరీక్ష విధానం పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరారు. ఈ సమస్యలన్నింటిని ముఖ్యమంత్రి కలుగజేసుకుని సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గౌరవాధ్యక్షుడు రాధాకృష్ణ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మోడెం చెంగల రాయుడు, ఆదినారాయణ, వెంకట్రమణ, విజయ్ కుమార్, పీరయ్య, చిన్న రెడ్డగప్ప, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రి వసతులను పరిశీలిస్తున్న నాయకులు



సూపరింటెండెంట్ తో మాట్లాడుతున్న జనసేన పార్టీ ఇంచార్జ్ నాయకులు

పీలేరు ఆగస్టు 25 ప్రభాతవార్త:
పీలేరు ప్రభుత్వాసుపత్రిని సోమవారం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బెజవాడ దినేష్ , పీలేరు మండల అధ్యక్షులు వల్లెపు మోహన్ కృష్ణ , ఉమ్మడి చిత్తూరు జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి ల ఆధ్వర్యంలో పీలేరు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ఆసుపత్రిలో రోగులకు కావాల్సిన దాదాపు అన్ని సౌకర్యాలు ఉన్నాయని, అన్నీ మందులని ప్రభుత్వం చేకూర్చుతోంది అని తెలిపారు. కొన్నిసార్లు రోగులకు పడకలు సరిపోవడం లేదని దాతల ద్వారా సమాకూర్చాలని తెలిపారు. జనసేన నాయకులు 20 పడకలను త్వరలోనే సమాకుర్చుతామని హామీ ఇవ్వడం జరిగింది. జనసేన నాయకులు ఆసుపత్రిలో చేరిన రోగులతో మాట్లాడుతూ సమయానికి మందులు, ఆహారం, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఔటసోర్సింగ్ పారిశుధ్య కార్మికుల సమస్యలని తెలుసుకుని త్వరగా పరిష్కారం చూపుతామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు చిరంజీవి, మున్నా జనసేన, గౌస్ జనసేన, మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, నాయకులు నాగరాజు,శేఖర్, భార్గవ, చరణ్ పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలు ముద్దు

వేంపల్లి: ఆగస్టు 25 (ప్రభాత వార్త):
పర్యావరణం కన్నతల్లి లాంటిది. ప్రాణుల మనుగడ పర్యావరణం పై ఆధారపడి ఉంటుంది. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం, కాపాడుకోవడం మనందరి బాధ్యత అని నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో, రసాయనాలతో కూడిన భారీ వినాయక విగ్రహాలను ప్రతిష్టించడం, పూజలు చేయడం, తర్వాత చెరువుల్లో గాని, కాలువల్లో గాని , జలాశయాలలో గాని నిమజ్జనం చేయడం ద్వారా జల కాలుష్యం జరుగుతా ఉంది. ఆ జలాశయాల్లో ఉన్న చేపలు గాని, మిగతా జలచరాలు రసాయనాల ప్రభావం వల్ల చనిపోతున్నాయి. మట్టితో చిన్న విగ్రహాలను ఏర్పాటు చేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. కాబట్టి భక్తులు, ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తులసి రెడ్డి అన్నారు.

## మోటార్ షెడ్ కూల్చిన వారిపై చట్టపరమైన చర్యలు



నేలమట్టమైన వాటర్ షెడ్ స్థలం.



కార్యదర్శి రామసుబ్బారెడ్డి.

చిట్వేలి, ఆగస్టు 25, ప్రభాతవార్త:
చిట్వేలి గ్రామపంచాయతీ వైయస్సార్ కూడలి సత్యమ్మ వీధి వద్ద మోటార్ షెడ్ నిర్మాణాన్ని కూల్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి కె.రామసుబ్బారెడ్డి అన్నారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఆగస్టు 24 ఆదివారం సత్యమ్మ వీధికి చెందిన కొందరు వ్యక్తులు జెసిబి యంత్రాన్ని ఉపయోగించి ముందస్తు పంచాయతీ అనుమతులు లేకుండా మోటార్ షెడ్డు నిర్మాణాన్ని కూల్చారన్నారు. 1994 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడానికి స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామని, మరియు పైఅధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. పంచాయతీ ఆదాయాన్ని పెంచే క్రమంలో పంచాయతీ ఆస్తులు నందు నిర్మాణాలు చేపట్టి లీజుకు ఇచ్చేందుకు సత్వరమే చర్యలు చేపడతామన్నారు. 5291A/A లో గల 8 సెంట్ల భూమి ఆక్రమణ పై హైకోర్టులో కేసు నడుస్తూ ఉందని తెలిపారు. పంచాయతీకి సంబంధించి ఎలాంటి ఆస్తులను ఎవ్వరు ఆక్రమించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మేఐహెల్ప్యూ ఫౌండేషన్కు 10వేల విరాళం

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 25, ప్రభాతవార్త :



స్థానిక ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా సోమవారం మేఐహెల్ప్యూ ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణరావు మిత్రబృందం వెటర్నరీ డాక్టర్ శ్రీధర్ రెడ్డి, గుండ్లూరు చిన్న, మాచీ శివ, రంగనాథం, శ్రీను గునిసెట్టి, రమేష్ కుమార్, బాబు, బంగార్ రెడ్డి, శ్రీను (గోల్డ్స్మిత్), నారాయణ రెడ్డి, మాధవ్ రెడ్డి కలిసి 10,000/ విరాళం అందజేశారు. చైర్మన్ మోరే లక్ష్మణరావు మాట్లాడుతూ ఇలాంటి స్నేహితుల దానం నిజమైన బంధానికి ప్రతీక అన్నారు. స్నేహం అనేది కేవలం కలిసి ఉండడమే కాదు, సమాజానికి తోడుగా నిలబడటమే అసలైన అర్థమని అభిప్రాయ పడ్డారు. ఫౌండేషన్ సభ్యులు అందరూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సేవే మానవత్వం ఇలాంటి సహాయం మా కార్యక్రమాలకు మరింత బలాన్నిస్తుందని సభ్యులు పేర్కొన్నారు. స్నేహం నిజమైనప్పుడు, అది సేవ రూపంలో వెలుగుతుందని స్థానికులు కూడా ఈ మిత్రబృందాన్ని ప్రశంసించారు. ఆగమనంలో ఉన్న వినాయక చవితి సందర్భంగా,"వినాయకుడి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ వీరందరి కుటుంబాలపై ఉండాలని కోరుకుంటున్నామని ఫౌండేషన్ తరఫున ఆశీస్సులు అందించారు.

## పేదలకు అండగా సీఎం సహాయ నిధి

### పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను అందిస్తున్న దృశ్యం

పులివెందుల, ఆగస్ట్ 25 , ప్రభాతవార్త:
రాష్ట్రంలోని పేద ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు అండగాసీఎం సహాయ నిధి నిలుస్తోంది అని పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి అన్నారు. పులివెందులలోని స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాల యంలో సోమవారం ఒక కోటి ఎనబై ఆరు వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. సీఎం సహాయ నిధి కిందపులివెందుల నియోజక వర్గానికి చెందిన 212 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందారు. ఈ సందర్బంగా జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి మాట్లాడుతూ వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోందనీ ఈ నిధులు పార్టీలకు అతీతంగా, కేవలం అర్హత ఉన్నవారికి మాత్రమే అందించ బడుతున్నాయనీ అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వైద్య సహాయానికి సీఎం చంద్రబాబు అందించిన నిధులు సకాలంలో చేరేలా కృషి చేసిన బిటెక్ రవికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల సింగిల్ విండో ప్రెసిడెంట్ సునీల్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివోహం సేవలు ప్రశంసనీయం

### రెడ్ల సేవా సంఘం ప్రతినిధులు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 25 ప్రభాతవార్త :



శివోహం కమిటీ సేవలు ప్రశంసనీయమని రెడ్ల సేవా సంఘం, రెడ్ల కళ్యాణ మండపం ప్రతినిధులు కొనియాడారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ దాదాపు గత 4 సంవత్సరాలుగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారు అన్నప్రసాద సేవ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ప్రతి వారం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా శివోహం అన్నప్రసాద సేవ సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించడం వారి సేవా నిరతికి నిదర్శనమన్నారు. వారి సేవలు మరిన్ని రోజుల పాటు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు మురు యజకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, లింగారెడ్డి, శేఖర్, దేవానంద్ పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన స్థలాల పరిశీలన

ఓబులవారిపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త
మండల కేంద్రమైన ఓబులవారిపల్లి మంగంపేట పరిధిలో ఉన్న గోవిందం సోమవారం రైల్వే కోడూరు సిఐ వెంకటేశ్వర్లు ఓబులవారిపల్లి ఎస్పై మహేష్ బాబులు ఏపీఎండిసి అధికారులు సిపిఓ గోపీనాథ్ లు వినాయక నిమజ్జన స్థలాలను అందులో ఏర్పాట్లు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రి వేళల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా లైటింగ్ క్రమబద్ధీకరణ కొరకు . బాడికెట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ట్రాక్టర్లకు ట్రాక్టర్లు వచ్చే వినాయక బొమ్మలకు సౌకర్యార్థంగా నిమజ్జనం జరిగే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని చిన్నపిల్లలు గీత రాణి వారు నిమజ్జన స్థలాలకు వద్దకు రాకూడదని ఆంక్షలు ఏర్పాటు చేశామన్నారు సుఖ సంతోషాలతో వినాయక నిమజ్జనం జరుపుకోవాలని అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.



## మత్తు వ్యసనం లేకుంటేనే సమాజంలో గౌరవం

స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు



**తొండూరు ఆగస్టు 25 ప్రభాతవార్త :**
తొండూరు మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం మాదక ద్రవ్యాల నివారణపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమం లో ప్రాథమిక వైద్యశాల వైద్యులు హరిఫుల్ల మాట్లాడుతూ మద్యపానం, ధూమపానం, గంజాయి, బ్రౌన్ షుగర్ లాంటి మత్తు పదార్థాల అలవాటు తో మానవ శరీరం లోని అవయవాలు దెబ్బ తిని అనారోగ్యం పాలై కుటుంబం ఆర్థికంగా వెనకబడి పిల్లల పోషణ భారమై రేపటి పౌరులుగా ఎదగవలసిన బాల్యాన్ని బానిసలుగా చేయడమే కాకుండా సమాజంలో గౌరవాన్ని కోల్పోవడం కన్నా, మత్తు వ్యసనాలు లేకుంటేనే సమాజంలో గౌరవం దక్కుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కష్టాన్ని, గురువుల కృషి ని మరవకుండా, మంచి స్నేహితులను ఎంచుకుని, భవిష్యత్ ప్రణాళికలతో ఉత్తమ పౌరులుగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రుల కు మరియు కుటుంబ సభ్యులకు వారి పిల్లలే వారికి స్థిరాస్థి కావున ఒకవేళ కుటుంబం లోని వ్యక్తులు మత్తు పదార్థాలకు బానిసలుగా ఉంటే వారిని వాటి బానిసత్వం నుండి విముక్తి చేయగలిగే శక్తి విద్యార్థికి ఉంది కావున తగిన ఆలోచన, ప్రణాళిక బద్దంగా వ్యవహరిస్తే తప్పకుండ అలాంటి వారిలో మార్పు తెచ్చి సమాజహితులుగా తయారు చేసే అవకాశం ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులచే మత్తు పదార్థాల వలన కలిగే దుష్పరినామాలను తెలియజేసే పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ధృవీకరణ పత్రాల పరిశీలన



**కడప క్రైం ఆగస్టు 25, ప్రభాతవార్త :**
కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నియామక ప్రక్రియలో భాగంగా, అభ్యర్థుల ధృవీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, డీ.పీ.ఓ సిబ్బంది నిర్వహించారు. ఈ పరిశీలనకు మొత్తం 352 మంది అభ్యర్థులకు గాను 190 మంది సివిల్, ఎ.పి.ఎస్.పి అభ్యర్థులు హాజరయ్యారు. (సివిల్ 143, ఏపిఎస్పి 47) అభ్యర్థుల విద్యార్హత, కుల ధృవీకరణ పత్రం, స్థానికత సర్టిఫికేట్, స్పెషల్ కేటగిరి సర్టిఫికేట్, ఇతర అవసరమైన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, అభ్యర్థుల వద్ద నుండి మూడు సెట్ల అటెస్టేషన్ పత్రాలను తీసుకోవడం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి అభ్యర్థి సమర్పించిన పత్రాలను కుణ్ణంగా పరిశీలించడం జరిగిందని, సరైన ధృవీకరణ పత్రాలు ఉన్న అభ్యర్థులకే ఉద్యోగం వస్తుందని, ఎవరైనా తప్పుడు పత్రాలు ఉన్నట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పత్రాల పరిశీలన అనంతరం, అర్హత ఉన్న అభ్యర్థులను తదుపరి నియామక దశకు ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (ఎ.ఆర్) బి.రమణయ్య, ఎ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాసరావు, ఆర్.ఐలు వీరేష్, 2టెటస్, శివరాముడు, ఎ.ఓ కె.వెంకటరమణ, సూపరింటెండెంట్ లు ఎస్.గౌస్ పీర్, సురేష్ బాబు, సీనియర్ అసిస్టెంట్ బి.శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ లు గౌసుల్ వారా, ప్రసన్న కుమార్, ఎస్.ఎ రమేష్ బాబు, ఎం.కిషోర్ కుమార్, వాణిశ్రీ, బి.వి పవన్ కుమార్, బి.మనోహర్, అనిల్ కుమార్, అస్లాం, భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్, రమేష్ బాబు, జి.గురప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రమధాన కార్యక్రమంలో విద్యార్థులు



శ్రమదానం చేస్తున్న చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు

**పులివెందుల, ఆగస్ట్ 25, ప్రభాత వార్త:**
పులివెందులలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల బీకాం విద్యార్థులు శ్రమదానం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులు ఆలయ ప్రాంగణంలోని పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. రోడ్లను పరిచారు. పరిసరాలను అందంగా తీర్చిదిద్దా రు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కెవి రమణ విద్యార్థులకు శ్రీ రంగనాథ స్వామి చరిత్ర పుస్తకాలను అందజేశారు. విద్యార్థుల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏపీజేయు రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయ కులు, ప్రిన్సిపాల్ వై ఎన్ రెడ్డి, ఆలయ సిబ్బంది విజయ్ హిందూ ప్రతినిధి జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులను కలిసిన మైనార్టీ ఉపాధ్యక్షులు



మంత్రులను కలిసిన ఏస్ఏ.మస్తాన్

**మదనపల్లె, ఆగస్టు 25 ప్రభాతవార్త :**
రాష్ట్ర రవాణా, క్రీడ యువజన సర్వీసుల ఖాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డిలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు, మదనపల్లె నియోజకవర్గ టిడిపి నేత ఎస్ఎ.మస్తాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం రాయచోటిలో అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్నిక విషయమై సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు, టిడిపి ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన ఎస్ఏ.మస్తాన్ రాష్ట్ర మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిశారు. మదనపల్లెలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురించి మంత్రుల దృష్టికి ఎస్ఏ.మస్తాన్ తీసుకువచ్చారు.

# వాడవాడకు బయలుదేరుతున్న వినాయకుడు



**మైదుకూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
మైదుకూరు మున్సిపాలిటీ లోని ప్రొద్దుటూరు రోడ్డు నంద్యాల రోడ్డులో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలు వాడవాడకు బయలుదేరుతున్న వినాయకుడు, వినాయక పండుగ చేయడములో అత్యధిక సంఖ్యలో యువతకు పెద్ద పండుగ అంతే కాకుండా హిందువుల ఐక్యత కోసం గణపతి పండుగ పట్టణ గ్రామాలలో పెద్ద సంఖ్యలో ఖర్చు చేస్తూ భారీగా సన్నాహాలు చేయడంలో నిమగ్నమై యువత ఉత్సాహంగా వాడవాడకు గణపతి విగ్రహాలను తీసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు,వ్యాపారస్తులు స్థానికులు పెద్ద సంఖ్యలో యువతకు సహకారం అందిస్తూ వినాయక చవతి పండుగ నెల రోజుల ముందుగానే ఈ పండుగ సందడి మొదలైంది. పెద్ద సంఖ్యలో హిందువుల పండుగలు జరుగుతున్నాయి అంటే చాలమందికి ఉపాధి చూపిస్తాయి. అంతేకాకుండా వ్యాపార వర్గాలలో హిందువుల పండుగ కోట్ల రూపాయల లో వ్యాపారాలు జరుగుతుంటాయి. ఎంతో మందికి ఉపాధి చూపిస్తూ అత్యధిక సంఖ్యలో పండుగ వాతావరణం నెలకొల్పుతుంటుంది. అయితే ఇదే అదునుగా చూసుకొని వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో హిందువుల దగ్గర నుండి భారీగా రేట్లు పెట్టి వసూలు చేస్తూ ఉంటారు. వ్యాపరస్తులను కట్టడి చేయడంలో ప్రభుత్వాలు అధికారులు నాయకులు చొరవ తీసుకోవాలి. హిందూ పండుగలు వచ్చాయి అంటే అత్యధిక సంఖ్యలో రేట్లు పెంచి వ్యాపారాలు చేస్తారు. దీనిని ప్రభుత్వాలు కట్టడి చేసే విధంగా ఉండాలని హిందు వర్గాల ప్రజలు కోరుకుంటున్నారు. సప్లయర్స్ వాళ్ల రోజువారిగా కోట్లల్లో వ్యాపారం అలాగే పూలు, పండ్లు, కిరాణా వస్తువులను అత్యధిక సంఖ్యలో రేట్లు పెంచి పండుగ సాకుతో పెద్ద మొత్తంలో వ్యాపారాలు చేస్తారు. దీనిని ప్రభుత్వాలు కట్టడి చేసే విధంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. అలాగే ఇతర పండుగలకు ఎలాంటి ఆక్షేపణలు ఉండవు కానీ ముక్కోటి దేవతలతో ఆశీర్వాదాలు పొందిన ఆ గణేశుని పండుగ చేసుకోవాలంటే అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వీటిపై ప్రభుత్వాలు ఆలోచన చేయాలని హిందువులకు అండగా ఉంటూ పండుగ విషయంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా బాధ్యతగా పోలీస్ అధికారులు సహకరించి వినాయక చవితి పండుగకు ఎలాంటి సంఘటనలు జరగకుండా సహాయ సహకారాలు అందించాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు. గణేశుని మండపాలలో యువత భక్తి గీతాలతో భక్తితో పండుగను జరపాలి. హిందూల పండుగ భక్తితో సంబంధమైనది ఎంత పెద్దగా చేశామో అనేది కాదు ఎంత భక్తి శ్రద్ధ ప్రేమతో చేశామే అనేది ముఖ్యం ఇంకొక్క విషయం సనాతన ధర్మంలో ప్రతి పండుగ సంస్కృతి సాంప్రదాయాలతో ముడిపడి ఉంటుంది కాని దేవుని వెనకాల పెట్టుకొని ముందు సినిమా డ్యాన్సులు వేయడం ఎటువంటి పద్ధతి కాదని హిందూ ఐక్య వేదిక, ఆర్ఎస్ఎస్ లాంటి పెద్దలు యువతకు చెబుతూనే ఉన్నారు. గణేష్ మండపాల్లో భగవత్ నామ సంకీర్తనలు చేయండి. అద్భుతమైన నృత్యాలు గాన సేవలు చేయండి. హిందూ సాంస్కృతిక సాంప్రదాయాలు హరికథలు, వీటిని ప్రోత్సహించండి. హిందూ సంస్కృతిక సాంప్రదాయాలని గౌరవించండి యువతకు పెద్దలు ఈ సందేశాన్ని పెద్దలు ముందుకు తీసుకెళ్లాలని జరగబోయే తరాలకు పండుగలు గురించి తెలుసుకునేలా ఉండాలని హిందూ ఐక్యవేదిక సభ్యులు అనేక సందర్భాల్లో వినాయక కమిటీ సభ్యులకు కూడా తెలియజేశారు. వీటిని పాటిస్తూ యువత మండపాల్లో భక్తులకు అసౌకర్యం కల్పించకుండా భక్తులు అధిక సంఖ్యలో మహిళలు పిల్లలు కుటుంబ సభ్యులతో వస్తూ ఉంటారు వారితో మీ ప్రవర్తన భక్తితో ఉండే విధంగా ప్రవర్తిస్తూ ఎలాంటి సంఘటనలు సినిమా పాటలు సినిమా డాన్సులు చేయకుండా భక్తులకు అసౌకర్యం కలగకుండా పద్ధతులు పాటించి పండుగ జరిపినప్పుడే దేవుని ఆశీస్సులు అందుతాయి. అలాకాకుండా చెడు వ్యసనాలు తీసుకొని మండపంలో భక్తులకు ఇబ్బందులు కలిగిస్తే పోలీసు వారు కఠిన చర్యలు తీసుకుంటారు. అలాంటి వాటి జోలికి వెళ్లకుండా క్రమశిక్షణతో బాధ్యతతో గణనాథుని మండపంలో గణేశుని పూజలతో మంచి ప్రవర్తన తో మెలిగి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా యువత ముందు ఉండి నడిపి నిమిజ్జం వరకు ఎలాంటి చెడ్డపేరు తేవకుండా పాటించి పెద్ద సంఖ్యలో పండుగ వాతావరణంలో గణనాధుని ఆశీస్సులు పొందాలని ప్రజల కోరుకుంటున్నారు.

## అలుమ్ని ఆవిష్కరణకు ప్రత్యేక గుర్తింపు



**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**
అలుమ్నీ ఆవిష్కరణకు ఎం ఎస్ ఎం ఇ 4.0 (సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ) హాకథాన్‌లో గుర్తింపుతో పాటు రూ. 14.5 లక్షల నిధులు మంజూరయ్యాయి. అన్నమాచార్య యూనివర్సిటీ విద్యార్థులు, అలుమ్నీల ఆవిష్కరణాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం లభిస్తోంది. ఎం ఎస్ ఎం ఇ 4.0 (సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ) హాకథాన్ పథకం ద్వారా విద్యార్థులు, అలుమ్నీలు సమాజానికి ఉపయోగకరమైన ఉత్పత్తులను అభివృద్ధి చేసేందుకు ప్రోత్సహించబడుతున్నారు. యువతలోని ప్రతిభను వెలికితీసి వారికి స్టార్టప్‌ల రూపంలో ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం. ఈ నేపథ్యంలో అన్నమాచార్య యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అలుమ్నీ కె. సింధూరి సమర్పించిన ఆలోచన ఎం ఎస్ ఎం ఇ 4.0 (సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ) హాకథాన్‌లో ఎంపికైంది. ఆమె ప్రతిపాదన ప్రకారం కోకూన్ వ్యర్థాలను వినియోగించి అలంకార వస్తువులు, మెమెంటోలు తయారు చేయనున్నారు. ఈ ఆలోచనను పరిగణనలోకి తీసుకుని రూ.14.5 లక్షలు మంజూరు చేయబడ్డాయి. ఈ నిధులను వినియోగించి స్టార్టప్‌ను ప్రారంభించడానికి అన్నమాచార్య యూనివర్సిటీతో కలిసి ముందుకు సాగనున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ ఈ. సాయిబాబా రెడ్డి కె. సింధూరిని అభినందించారు. ఇంక్యుబేషన్ సెంటర్ డీన్ డాక్టర్ డి. కృష్ణమోహన్ రాజు మాట్లాడుతూ, ఈ స్టార్టప్ అన్నమాచార్య యూనివర్సిటీ ఇంక్యుబేషన్ సెంటర్‌తో సహకారంగా ప్రారంభమవుతుందని తెలిపారు. విద్యార్థుల ఆలోచనలను సమాజ ప్రయోజనాల కోసం ప్రోత్సహిస్తూ స్టార్టప్‌ల రూపంలో అభివృద్ధి చేయడం యూనివర్సిటీ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## ఆర్యవైశ్య సభ నూతన అధ్యక్షులుగా బల్లాని చెన్నకేశవ ప్రసాద్

**మైదుకూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త:**



మైదుకూరు నంద్యాల రోడ్డు కన్యక పరమేశ్వరి అమ్మవారి శాల ఆలయంలో ఆర్యవైశ్య సభ నూతన అధ్యక్షులుగా బల్లాని చెన్నకేశవ ప్రసాద్ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి వారిచే భక్తి ప్రార్థనతో ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిధులచే జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ముఖ్య అతిథులు ఉపన్యాసంలో మైదుకూరు ఆర్యవైశ్య అధ్యక్షులుగా నూతన పదవి చేపట్టిన బల్లాని చెన్నకేశవ ప్రసాద్ బాధ్యతతో అమ్మవారి శాల అభివృద్ధి, దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులగా: జూటూరు బాల వీరయ్య, పేరూరు నాగరాజు, పబ్బతి గోపాల్, దొంతు వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శులుగా: కోట అశోక్ కుమార్, ఉప కార్యదర్శిలు గా: పుట్టా శివయ్య, దేవతి శ్రీరాములు, సూరే సుబ్బరాజు, సంది పూటీ సతీష్, వంక దారి రవి, ప్రసాద్, కోశాధికారికారిగా: దరిశ శ్రీనివాసులు, ఉప కోశాధికారులుగా: కటకం వెంకటసుబ్బయ్య, ఎల్లనూరు జగన్, కొప్పరపు రామకృష్ణ, దశ ప్రసాద్, అంతే కాకుండా ప్రత్యేక పర్యవేక్షకులు, కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా: సూరిశెట్టి వెంకట గురు ప్రసాద్ గుప్తా (మైదుకూరు మాజీ ఆర్యవైశ్య సభ అధ్యక్షులు), చిప్పగిరి ప్రసాద్ (తిరుమల తిరుపతి దేవస్థానములు మాజీ పాలకమండలి సభ్యులు), బూశెట్టి రాంమోహన్ రావు, టంగుటూరు మారుతి ప్రసాద్, దొంతు సుబ్రహ్మణ్యం, గాదంశెట్టి సుధాకర్ గుప్తా, కొండపల్లి చిన్న సుబ్బారావు, కొండపల్లి దేవి, పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం అందరికీ విందు ఏర్పాటు చేశారు.

## ఎయిడ్స్‌పై అందరూ అవగాహన కలిగి ఉండాలి

**సుండుపల్లె, ఆగస్టు 25 ప్రభాతవార్త :**
ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పి సి ఎస్ ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని వీరభద్ర డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. హెచ్ ఐ వి లోని 8 రకాల అంశాలపై ఎనిమిది వారాలపాటు మీకు తెలుసా రాష్ట్రస్థాయి క్యాంపెయిన్ నిర్వహించి అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. సుఖ వ్యాధుల పట్ల అవగాహనతో ఎక్కువమంది హెచ్ఐవి రక్త పరీక్షలు చేసుకునేలా, హెచ్ఐవి బాధితుల పట్ల చిన్నచూపు వివక్షతను, ఎయిడ్స్ యాక్ట్ 2017 మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1097 మొదలైన వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ త్రివేణి, సుహాసిని, రమణమ్మ, శివ కుమార్, పిసిఎస్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మదనపల్లి జిల్లా ప్రకటన ఎప్పుడు

యువసేన అధ్యక్షుడు పునీత్



**మదనపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త**
మదనపల్లిను జిల్లాగా అధికారికంగా వెంటనే ప్రకటించాలని బహుజన్ యువసేన బివైస్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి, సబ్ కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది, అనంతరం బహుజన్ యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ, ఎంతో చరిత్ర గల, అన్ని అర్హతలు మరియు హంగులు కలిగిన మదనపల్లిని గతంలో వారి సొంత రాజకీయాల ప్రయోజనాల కోసం జిల్లాగా ప్రకటించకుండా తీవ్ర మోసం చేశారని, గత ఎన్నికల ప్రచారంలో భాగంగా మదనపల్లికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ వారి కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మదనపల్లి జిల్లాగా ప్రకటిస్తామని ఎన్నికల హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర సంవత్సరం అవుతున్న ఇంత వరకు మదనపల్లి జిల్లాగా అధికారికంగా ప్రకటించలేదని తెలిపారు. ఎంతో ఆశతో మదనపల్లి జిల్లాగా ప్రకటిస్తే కొత్త కొత్త పరిశ్రమలు, కంపెనీలు వస్తాయన్నారు. అలాగే నిలిచిపోయిన మెడికల్ కాలేజ్ పనులను త్వరగా పూర్తిచేసి 2026 నూతన విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే బీటీ కాలేజ్ కు యూనివర్సిటీగా ప్రకటించి పూర్వవైభవం వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని పునీత్ కోరారు, ఈ కార్యక్రమంలో బహుజన్ యువసేన నాయకులు జిలాని భాష, హరికృష్ణ, శ్రీనివాసులు, నవీన్, నిజాం, శశి కుమార్, వినయ్, సాయికిరణ్, భాను, నాగేంద్ర, నితీష్, మనీ, జగదీష్, సంతోష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ

**సుండుపల్లె, ఆగస్టు 25, ప్రభాతవార్త:**





నీట్ పరీక్ష 2025, 2026 సంవత్సరంలో సుండుపల్లి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండల పరిధిలోని గుట్ట కాడ బలిజ పల్లికు చెందిన గంటల నాగరాజ కుమార్తె శృతి నీట్ పరీక్షలో 535 మార్కులు సాధించి 20208 ఆల్ ఇండియా ర్యాంకును సాధించింది. అలాగే కుమ్మరపల్లి కి చెందిన చెంద్రాయుడు కుమారుడు రావూరి ప్రకాష్ అనే విద్యార్థి 509 మార్కులు సాధించి 41895 ఆల్ ఇండియా ర్యాంకును సాధించాడు. ఈ ఇద్దరు విద్యార్థులకు శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజ్ తిరుపతిలో సీటు సాధించారు. వీరు పూర్వం లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో చదవడంతో సోమవారం కరస్పాండెంట్ నాగేశ్వరరావు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎరువుల దుకాణాలపై

## విజిలెన్స్ అధికారుల దాడులు

**దువ్వూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన దువ్వూరులోనూ చింతకుంట, కానగూడూరు గ్రామాల్లో ఉన్న రసాయనిక ఎరువుల దుకాణాలపై విజిలెన్స్, వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. దువ్వూరులోని కాశిరెడ్డి నాయన, వెంకటేశ్వర, లక్ష్మీ శ్రీనివాస, కేఎన్ఆర్ తదితర దుకాణాలపై దాడులు చేసి రికార్డులను పరిశీలించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అడిషనల్ ఏఎస్పి శ్రీనివాసరావు, సీఐ శివన్న, జెడిఎ కృష్ణ మూర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని రైతులకు తెలిపారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో 3350 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందని, అలాగే దువ్వూరులో రైతు సేవ కేంద్రాల వద్ద 20 టన్నులు, ప్రవేట్ డీలర్ల వద్ద 72 టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. వీటిని ప్రైవేట్ వ్యాపారస్తులు 45 కేజీల బస్తా 266 రూపాయలకు విక్రయించాలన్నారు. అంతకంటే ఎక్కువగా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఇతర ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని చెప్పడం చట్టరీత్యా నేరం అన్నారు. ఆ విధంగా ఎవరినైనా అడిగితే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి, ఏఎస్ఐ భూషణం తదితరులు పాల్గొన్నారు.



## రెస్టారెంట్లలో ఆహార తయారీ, వాడకం వివరాలు-వినియోగదారుని హక్కు

(సుప్రీం కోర్టు తీర్పు)

**బద్వేలు లీగల్, ఆగష్టు 25 ప్రభాతవార్త :**
హోటళ్ళు లేదా రెస్టారెంట్లలో వడ్డించే ఆహారం విషయంలో వినియోగించే పదార్థాలు తయారీ పద్ధతుల గురించి వినియోగదారుడు తెలుసుకునే హక్కు ఉందని సుప్రీం కోర్టు సమర్థిస్తూ స్పష్టం చేసింది. కన్స్యూమర్ ఈజ్ ద కింగ్ అని ధర్మాసనం పేర్కొంటూ ఏ హోటల్‌లో ఏ వంటకాన్ని తయారు చేస్తున్నారు, గతంలో ఇదే హోటల్‌లో మాంసాహారం (నాన్ వెజ్) వడ్డించారా? మొదలగు విషయాలను తెలుసుకునే హక్కు వినియోగదారుడికి ఉందని తెలిపింది. అయితే సదరు హోటల్ యజమానులు ఉద్యోగుల వ్యక్తిగత వివరాలను బహిరంగంగా ప్రదర్శించాల్సిన అవసరం లేదని ధర్మాసనం తెలిపింది. హోటల్ యజమానులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని కూడా వెల్లడించింది. యాత్రికులు లేదా ప్రయాణికులు వెళ్ళే మార్గంలో తినుబండారాల దుకాణాలు, ఇతర దుకాణదారులు తమ పేర్లను బోర్డులపై ప్రదర్శించాలని, క్యూఆర్ కోడ్‌లను కూడా ఏర్పాటు చేయాలని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు జారీ చేసిన ఆదేశాలను రద్దు చేయాలంటూ కోరుతూ అపూర్వానంద్ ఝా, మహువా మొయిత్రా సహా కొందరు వ్యక్తులు కోర్టులో దావా దాఖలు చేశారు. క్యూఆర్ కోడ్ విధానం వలన మత పరమైన వివక్ష, అసమానత్వానికి దారి తీస్తుందని సదరు దావాలో పేర్కొన్నారు. అయితే ప్రభుత్వాలు తతీసుకున్న నిర్ణయంపై తాము జోక్యం చేసుకోబోమని జస్టిస్ యం.యం.సుందరేశ్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన ధర్మాసనం సుస్పష్టం చేసింది. క్యూఆర్ కోడ్‌లను తొలగించాలంటూ దాఖలైన పిటీషన్‌పై విచారణ చేపట్టేందుకు ధర్మాసనం తిరస్కరిస్తూ రెస్టారెంట్లలో వడ్డించే ఆహారం, తయారీ, వాడక పదార్థాలు మొదలగు వాటి గురించి తెలుసుకునే హక్కు వినియోగదారుడికి ఉందంటూ సుప్రీం కోర్టు సుస్పష్టం చేస్తూ తే. 07-5-2025 దీన ఈ తీర్పును వెలువరించింది. (అపూర్వానంద్ ఝా, మరొకరు ఎదిరి యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు డబ్ల్యూపి (క్రిమినల్) నెం.328/2024 విత్‌డబ్ల్యూపి(సి) నెం.463/2024, 485/2024, 488/2024)

## జిల్లా జూనియర్ షూటింగ్ బాల్ జట్టుకు ఆరుగురు



**తంబళ్లపల్లె ఆగస్టు 25 ప్రభాతవార్త :**
తంబళ్లపల్లె మండలం లోని ఆరుగురు విద్యార్థులు అన్నమయ్య జిల్లా జూనియర్ షూటింగ్ బాల్ జట్టుకు ఎంపికయ్యారు. ఆదివారం మదనపల్లెలోని గ్రీన్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మైదానంలో జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ జునైద్ అక్బరీ, కార్యదర్శి గౌతమీ ఆధ్వర్యంలో జూనియర్స్ షూటింగ్ బాల్ అన్నమయ్య జిల్లా బాల, బాలికల జట్ల ఎంపిక జరిగింది. ఈ ఎంపికల్లో జిల్లా నుండి పలు పాఠశాలల నుండి వందల మంది విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. మండలంలోని కన్నెమడుగు ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థినిలు రిషిత, ప్రియా వల్లిక తో పాటు స్టాండ్ బై గా స్వాతి ఎంపికయ్యారని పీడి ఖాదర్బాషా తెలిపారు. అదేవిధంగా కమ్మలపల్లి మోడల్ స్కూల్ నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న గౌస్ మహమ్మద్, టెన్త్ విద్యార్థిని కరి మున్నిసా, 9వ తరగతి విద్యార్థి హర్షవర్ధన్ ఎంపికైనట్లు పీడి లత చెప్పారు. జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులను ఎంఈఓ లు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, హెచ్ఎం మదన్మోహన్, ఎస్ఎంసి చైర్మన్లు, అధ్యాపకులు, ప్రజలు ప్రశంసించారు.

## వైభవంగా భైరవస్వామి గ్రామోత్సవం



**గాలివీడు, ఆగస్టు 25(ప్రభాతవార్త):**
మండల పరిధి పేరంపల్లి గ్రామంలో వెలసిన భైరవస్వామి గ్రామోత్సవాన్ని ఆవుల కుటుంబసభ్యులు, గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం పేరంపల్లి గ్రామం ఆవులవాండ్లపల్లి నుండి దప్పు వాయిద్యాల మధ్య బాణసంచాతో కోలాటాలు వేస్తూ భారీ జనసందోహంతో ఊరేగింపుగా గండిమడుగు ఆలయానికి చేరుకున్నారు. అనంతరం భైరవస్వామికి నదీ జలాలతో సాంప్రదాయబద్ధంగా పుణ్యస్నానాలు ఆచరింపజేసి స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలను వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, హిందూ సోదరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగాసనా ఎంపికలు..



**వేంపల్లి: ఆగస్టు 25 (ప్రభాత వార్త):**
కడప జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేంపల్లి పట్టణంలోని శ్లోక స్కూల్ నందు ఏజ్ కేటగిరి విభాగాలుగా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ మరియు సెక్రెటరీ అనిల్ మరియు తేజ లు మాట్లాడుతూ దాదాపుగా 70 మంది ట్రిబుల్ ఐటీ, కడప, పులివెందుల, తొండూరు మొదలగు ప్రాంతాల నుండి యోగాసనా క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు సెప్టెంబర్ నెల 6, 7 వ తేదీలలో జిల్లా తరఫున ద్వారకాతిరుమలలో, ఈస్ట్ గోదావరి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ట్రిపుల్ ఐటి డైరెక్టర్ డాక్టర్ కుమారస్వామి గుప్తా, ట్రిబుల్ ఐటీ క్యాంపస్ నిర్వహణ కోఆర్డినేటర్ పవన్ కుమార్, శ్లోక స్కూల్ కరస్పాండెంట్ నవనీశ్వర్ రెడ్డి, ప్రిన్సిపల్ సురేంద్ర మొదలగువారు విజేతలకు పథకాలు మరియు ప్రశంసా పత్రాలను అందజేసి రాష్ట్రస్థాయిలో జిల్లాకు పథకాలతో తిరిగి రావాలని క్రీడాకారులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ అబ్జర్వర్ మనోహర్ రెడ్డి, టెక్నికల్ రిఫ్రి కేశవ మొదలగు వారు పాల్గొన్నారు.

## 11 నూతన బార్లకు 51 దరఖాస్తులు

**పీలేరు ఆగస్టు 25 ప్రభాతవార్త :**
ఈ సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్ ర్నాష్ట్ర ప్రవేశపెట్టిన నూతన బార్ పాలసీ విధానంలో ఎటువంటి మార్పులు ఉండబోవని, ఇప్పటికే అనేక రాయితీలు ఇవ్వబడ్డాయి, ఇకపై రాయితీలు ఇవ్వబడవు మరియు సమయం పొడిగింపు ఉండబోదు అని తెలుపడమైనది. అన్నమయ్య జిల్లాలో ఈ నూతన బార్ విధానానికి స్పందన బాగా పెరిగింది, కావున కొంతమంది వ్యక్తులు అదేపనిగా అప్లికేషన్స్ పడుటలేదని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన బార్ పాలసీ పై దుష్ప్రచారం చేస్తున్నారు, కావున ఔత్సాహికులు ఈ ప్రచారాన్ని నమ్మకుండా అప్లికేషన్స్ గడువు తేదికి (26.08.2025, 5.00 P. M) ముందుగానే దరఖాస్తులు నమోదు చేసుకుంటారని మనవి. ఇప్పటివరకు మొత్తం అన్నమయ్య జిల్లాలో కేవలం 11 బార్లకు గాను ఇప్పటి వరకు 51 అప్లికేషన్లు నమోదు అవ్వటం జరిగినది. అంతట గడువు ముగింపు సమయం వరకు వేచివుండకుండా త్వరగా అప్లికేషన్స్ నమోదు చేసుకొని, చివరి నిమిషంలో తిరస్కరణకు గురికాకుండా జాగ్రత్త పడగలరు అని మనవి. కావున దరఖాస్తుదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి అయిన బి. మధుసూదన్ తెలియచేస్తున్నారు. సమాచారము కొరకు జిల్లా డిపి ఈవో అన్నమయ్య కార్యాలయము నందు లేదా డిపిఈ 7981216391 లేదా పీలేరు ఎక్సైజ్ కార్యాలయం ఫోన్ నెంబర్ కు 9440902539 సంప్రదించగలరు.